నవతెలంగాణ

1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 29 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

గణేష్ లడ్డు అదరహో..



రూ.11 లక్షల 1 రూపాయికి సొంతం చేసుకున్న పాటి సర్పంచ్ మున్నూరు లక్ష్మణ్

నవతెలంగాణ-పటాన్‌చెరు

పాటి వినాయకుడి లడ్డు అ'ధర'హో అనిపించేలా రికార్డు స్థాయిలో ధర పలికింది. బుధవారం రాత్రి పాటి గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద నెలకొల్పిన గణేష్ లడ్డు వేలంపాట పోటా పోటీగా కొనసాగింది. సర్పంచ్ మున్నూరు లక్ష్మణ్ రూ.11 లక్షల 1 రూపాయికి లడ్డూను సొంతం చేసుకున్నారు. గతేడాది రూ.4.30లక్షలు వెలికిన గణేష్ లడ్డు, ఈసారి మూడు రెట్లు అధికంగా పలకడం గమనార్హం. ఈ సందర్భంగా సర్పంచ్ మున్నూరు లక్ష్మణ్ మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతీయేడు లాగానే గ్రామస్తులందరం కలిసి భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులను ఉత్సవాలను ఘనంగా జరిపామన్నారు. వినాయకుడి కృపతో గ్రామస్తులందరు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం



నవ తెలంగాణ - సిద్దిపేట

భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తామని పలువురు అన్నారు. కామ్రేడ్ షహీద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో పీ.డీ.ఎస్.యు-పివైఎల్ సంఘాల అధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమా లలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్, పి.వై.ఎల్ జిల్లా అధ్యక్షుడు కె.ఎస్.అనిల్, పీ.డీ.ఎస్.యు జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు మహేష్, విద్యానాథ్, ఇంజనీరింగ్ వింగ్ కన్వీనర్ సాయి కార్తిక్, కో కన్వీనర్ వంశీ, పట్టణ నాయకులు తిరుపతి, శ్రీధర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

చెవిలో పూలతో నిరసన







- ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మె
- సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధృతం
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం

నవతెలంగాణ కౌడిపల్లి

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు చెవిలో పూలు పెట్టి నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐదు రోజులుగా ఆశా వర్కర్లు కౌడిపల్లి పిహెచ్సి ఎదురుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. గురువారం నిర్వహించిన సమ్మెలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం మాట్లాడుతూ పెరుగుతున్న ధరలక నుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషకాలను రూ.18 వేలకు పెంచి ఫిక్స్ వేతనం ఇవ్వాలన్నారు. హెల్త్ కార్డులు ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత సౌకర్యాలు ఆశాలకు ప్రభుత్వం కల్పించాలన్నారు. ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలన్నిటికీ ఆశాలను వర్తింపజేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు, మరియు ప్రమాద బీమా ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. లేప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించి వాలంటీర్లను ఏర్పాటు చేయాలన్నారు. 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియాస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రం చెల్లించిన కరోనా ఇసుక అలవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెల బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు 32 రకాల రిజిస్టర్స్ ను ప్రింట్ చేసి ప్రభుత్వమే సప్లై చేయాలన్నారు. క్వాలిటీతో కూడిన ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫార్మ్ ను ఇవ్వాలన్నారు. 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియాస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. ఏఎన్ఎం, జీఎన్ఎమ్ పోస్టుల్లో ఆశాలకు ప్రమోషన్స్ సౌకర్యం కల్పించి వెయిటేజ్ మార్కులు నిర్ణయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు వసంత, శ్యామల, మంజుల, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ మిరు దొడ్డి : ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాల స్వామి అన్నారు. మిరుదొడ్డిలో గురువారం ఆశా కార్మికులు నాలుగో రోజు చేస్తు న్న సమ్మెకు జిల్లా ప్రధాన కార్యదర్శి కామునీ గోపాలస్వామి మద్దతు తెలిపి మాట్లాడుతూ ఆశా కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు కనీస వేతనం 18 వేల రూపాయలు కరోనా అలవెన్స్ 16 నెలలు పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలనీ అన్నారు. ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఆరు నెలల పిఆర్సి బకాయలు వెంటనే చెల్లించాలని ఆశా కార్మికులను పార్టోత్సవాలు కాకుండా ఫిక్స్ వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించకుంటే మంత్రుల పర్యటనలు అడ్డుకుంటామని హెచ్చరిక చేశారు. సిఐటి మండల కేంద్రంలో మద్దెల ఆంజనేయులు ఆశా కార్మికులు బాలమని, కవిత, మాలతి, విజయ, బుజ్జి పాల్గొన్నారు.

నవ తెలంగాణ మిరు దొడ్డి : ఆశ వర్కర్లకు 18000 అమలు చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు మండల కార్యదర్శి ఎల్లం అన్నారు. అక్బర్పేట భూంపల్లి మండలం లో ఆశ వర్కర్ల సమ్మె 4వ రోజుకు చేరుకుంది. గురువారం రోజున ఆశ వర్కర్లు చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కనీస వేతనం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అనేక రకాల సర్వేలు చేస్తూ మాతో వెట్టి చాకిరి చేయించుకుంటుందని అన్నారు పనికి తగిన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సుజాత రామా పార్వతి, సరస్వతి పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: కరోనా నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారని సీఐటీయూ జిల్లా కోశాధి





కారి జి.భాస్కర్ అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆశాలు చేస్తున్న 4వ రోజుకు చేరుకున్న సందర్భంగా చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాల సమస్యలు ప్రభుత్వం వెంట నే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్లు గత 32 సంవత్సరాల కాలంగా 28 వేల మంది పనిచేస్తున్నారని,వీరంతా మహిళలు, బడుగు,బలహీన వర్గాలకు చెందిన వారని గుర్తు చేశారు.బీపీ,షుగర్,థైరాయిడ్ తదితర అన్ని రకాల వ్యాధులను గుర్తిస్తూ, గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు, ఇతర ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. కరోనా మహమ్మారి కాలంలో సైతం కరోనా నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. (డబ్ల్యుహెచ్ఓ) ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డులను ప్రకటించిందని తెలిపారు. ఇన్ని పనులు నిర్వహిస్తున్న ఆశ వర్కర్లకు నేటికీ గతంతో పోలిస్తే ఈ కాలంలో అనేక రకాల పని బారం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశ వర్కర్లకు ఫిక్స్ డ్ వేతనం రూ.18000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీఎఫ్,ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించి హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షల ఇవ్వాలన్నారు. పారితోషకాలు లేని అదనపు పనులను ఆశలతో చేయించకూడదని, 2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి, ఏరియాస్ ను వెంటనే విడుదల చేయాలన్నారు. 32 రకాల రిజిస్టర్స్‌ను ప్రభుత్వమే ప్రింట్ చేసి అందించాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఈ సమస్యలు పరిష్క రించాలని లేనియెడల ఈ సమ్మెను మరింత ఉధృ తం చేస్తామని హెచ్చరించారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రవీణ, రాజకల, లక్ష్మి, పద్మ, స్వేచ్ఛా, నవీన, సాజిద, పుష్ప లత పాల్గొన్నారు.

నవ తెలంగాణ -దుబ్బాక: రాష్ట్ర ప్రభుత్వం తమకు రూ.18 వేల ఫిక్సుడ్ వేతనం,హెల్త్ కార్డులు ,ప్రమాద భీమాను కల్పించాలని కోరుతూ ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మె గురువారంతో 4 వ రోజుకు చేరింది.దుబ్బాక పురపాలిక కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆశాలు చేపట్టిన సమ్మెలో భాగంగా గురువారం ప్రభుత్వ మొండి వైఖరి పట్ల "చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన" వ్యక్తం చేశారు.ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల మాట్లాడుతూ కరోనా మహమ్మారి లాక్ డౌన్ కాలంలో ప్రజారోగ్యం పట్ల ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 28 వేల మంది ఆశాలు పనిచేస్తున్నారని వీరంతా బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారన్నారు. 32 రకాల రిజిస్టర్లను ప్రభుత్వమే ప్రింట్ చేసి అందించాలన్నారు. ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని పిఎఫ్,ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించి హెల్త్ కార్డులను ఇవ్వాలని,రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే తమ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆశా వర్కర్లు శ్యామల, శోభ, అనిత, లత, దేవలక్ష్మి, శారద, సంతోష, బాబాయ్, చంద్రకళ పలువురు పాల్గొన్నారు.

'లింగ తటస్థత'పై అవగాహన

నవతెలంగాణ - పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని విద్యార్థి సంఘాలయిన వస్త్రనోవా, ది వేవ్, డిబేట్ సొసైటీ, ఎథోస్లు సంయుక్తంగా 'బియాండ్ బైనరీ- ఎంబ్రేసింగ్ జెండర్ న్యూట్రాలిటీ' (ద్వి లింగానికి మించి - లింగ తటస్థను స్వాగతించడం) అనే అంశంపై రెండు రోజుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లింగ తటస్థత భావనను విద్యార్థులందరికీ పరిచయం చేయడం లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి వందలాది మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇటీవల లింగ తటస్థత గణనీయమైన గుర్తింపు పొందింది. 2019లో మెరియం-వెబ్ స్టర్ నాన్-బైనరీ సర్వనామం 'వారు'గా ప్రకటించారు. ఇది లింగ-తటస్థ భాష, దానిపై పెరుగుతున్న అవగాహనను ప్రతిబింబిస్తుంది. అప్పటి నుండి, వివిధ కార్యాలయాలు, బ్రాండ్లు, భారతీయ సినిమా కూడా ఈ భావనను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి దోహదపడింది. ఈ రెండు రోజుల కార్యక్రమం విభిన్న కమ్యూనిటీలలోని లింగ తటస్థత భావనను పరిశోధించడమే కాక, లింగ-తటస్థంగా గుర్తించే వ్యక్తుల గురించి లోతైన అవగాహనను అందించింది. లింగ వైవిధ్యాన్ని స్వీకరించడం, గౌరవించడం ప్రాముఖ్యతను విద్యార్థులు గుర్తించారు. ముఖ్యమైన సామాజిక సమస్యల గురించి జ్ఞానం, అవగాహనతో విద్యార్థులకు సాధికారత కల్పించింది.



గాంధీ జయంతి సందర్భంగా వ్యాసరచన, పోస్టర్ పోటీలు జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్హెచ్ఎస్) గురువారం వ్యాస రచన, గోడ పత్రికల రూపకల్పన (పోస్టర్ డిజైన్) పోటీలను నిర్వహించింది. '21వ శతాబ్దంలో గాంధీ ఔచిత్యం' అనే అంశంపై వ్యాసరచన పోటీ, 'గాంధీ శాంతి ఆలోచన'పై పోస్టర్ల రూపకల్పన పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమ ప్రతిభను, సృజనాత్మకతను చాటారు.ఈ సందర్భంగా జీఎస్హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్ మాట్లాడుతూ, గాంధీజీని చాలా భిన్నమైన, అద్భుత వ్యక్తిగా అభివర్ణించారు. ఆయన ఆలోచనలు, ఆదర్శాలను మరోసారి గుర్తు చేసుకుంటున్నందుకు అభినందించారు.గాంధీ బోధనల ప్రాముఖ్యతను డైరెక్టర్ నొక్కి చెప్పడంతో పాటు ప్రతి ఒక్కరూ ఆయన స్ఫూర్తిని సజీవంగా ఉంచుకుని ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆలపించిన భజనలు ఆహూతులందరినీ ఆకట్టుకున్నాయి.

సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవ తెలంగాణ -గజ్వేల్

మధ్యాహ్న భోజన కార్మికులకు అసెంబ్లీ సాక్షిగా సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, 2022 మార్చి నుండి ఏరియర్స్ డబ్బులు ఇవ్వాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రెండవ రోజు తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఆధ్వర్యంలో భాగంగా గజ్వేల్ లో ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు తీసుకుని వచ్చి భావి భారత పౌరులు విద్యార్థులకు స్కూల్లో వండి పెట్టడం జరుగుతుందని, గత విద్యా సంవత్సరం అక్టోబర్ నుండి ఇప్పటివరకు వంట చేసిన బిల్లులు జీతాలు రాలేదని అన్నారు. పని భారం పెంచుతున్న ప్రభుత్వం కేవలం వెయ్యి రూపాయల జీతంతో కార్మికుల కుటుంబాలు ఏ విధంగా గడుస్తాయని ప్రశ్నించారు కూరగాయల రేట్లు ,గుడ్ల రేట్లు పెరిగిన విద్యార్థుల మెనూ చార్జీలు పెంచడం లేదని దీంతో విద్యార్థుల భోజనం కోసం ఆస్తులు తాకట్టు పెట్టడం అప్పుల పాలు కావడం జరుగుతుందని అన్నారు. దీంతో అనేక రకాల మానసిక సమస్యలు ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు ప్రభుత్వం రుణాలు మంజూరు చేసి సహకారం చేయాలని అన్నారు. గుర్తింపు కార్డులు , కాటన్ యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో వంటశాల నిర్మాణం, పాత్రలు అందించాలని అన్నారు. రాజకీయ వేదింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు భాషయ్య భాగ్యమ్మ ,లక్ష్మీ, రాణి, యాదమ్మ అమృత, కళ్యాణి, శ్యామల, కవిత, లలిత తదితరులు పాల్గొన్నారు.



కెవిపిఎస్ ఆధ్వర్యంలో జాషువా జయంతి

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం గుర్రం జాషువా జయంతి నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అవాజ్ రాష్ట్ర కార్యదర్శి అబ్బాస్, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన కవి గుర్రం జాషువా అన్నారు. 1895సెప్టెంబర్ 28న గుంటూరు జిల్లా చాట్ల గడ్డ పాడు గ్రామంలో జన్మించారని, తక్కువ కులం వారు కావడంతో ఉపాధ్యాయులు విద్యార్థుల నుండి వివక్ష ఎదురుకున్నారని తెలిపారు. వివక్షత చూపుతున్నవారిని ఆయన ప్రతిఘటించేవారన్నారు. మూఢాచారాలపై తిరగబడ్డారన్నారు. వర్ణ, కుల వ్యవస్థపై పోరాడారని గుర్తు చేశారు. తెలుగు పండితుడిగా పని చేశారన్నారు. 36 గ్రంథాలు ఎన్నో కవితలు రాసి పశంసలు అందుకున్నారని తెలిపారు. ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందారని తెలిపారు. కేంద్ర సాహిత్య అవార్డు కళ ప్రపూర్ణ బిరిదు పద్మ భూషణ్ పురస్కారం అందుకున్నారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో కులవివక్షకు వ్యతిరేకంగా రాజ్యాంగ రక్షణకు పోరాడుదామని తెలిపారు. కార్యక్రమంలో కేవీపీయస్ జిల్లా అధ్యక్షులు పి. అశోక్ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. యాదగిరి,విద్యాసాగర్, చిరంజీవి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. రాజయ్య ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తండాల అభివృద్ధి

- తండాల అభివృద్ధికి 66 కోట్లు మంజూరు
- తాను పార్టీ మారుతానని వస్తున్న పుకార్లు అవాస్తవం
- ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నవ తెలంగాణ నర్సాపూర్

రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా నర్సాపూర్ నియోజకవర్గంలో గిరిజన తండాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాయని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని గిరిజన తండాల అభివృద్ధికి ప్రభుత్వం రూ.66 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు నర్సాపూర్ నియోజకవర్గంలోని గిరిజన తండాలో రూ.139 కోట్లతో సిసి రోడ్లు, బీటీ రోడ్లు వేసినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ తనకే ఇస్తారని పూర్తి నమ్మకం ఉందన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తప్ప ప్రతిపక్షమే లేదన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వస్తున్న పుకార్లను నమ్మవద్దని, బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని అన్నారు. చివరి వరకు బీఫామ్ తనకే వస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవన్నారు. రాను ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకొని మూడోసారి మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ ఉమ్మన్న గారి దేవేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్ ,జిల్లా కో ఆప్షన్స్ సభ్యులు మన్సూర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్, పిఎసిఎస్ చైర్మన్ లు రాజు యాదవ్ ,వెంకట్రాంరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, భోగశేఖర్, రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, నాయకులు హబీబ్ ఖాన్, వంబల బిక్షపతి, బండారి గంగాధర్, ఆంజనేయులు గౌడ్, ఇబ్రహీం తదితరులు ఉన్నారు.

గొల్లకుర్మలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం

గొర్రెలను రోడ్డుపై నిలిపి రాస్తారోకో

నవతెలంగాణ మిరుదొడ్డి / దుబ్బాక రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కుర్మలకు తీవ్ర అన్యాయం చేస్తుందని జాతీయ గొల్ల కుర్మల కాపర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉడుతల మల్లేశం యాదవ్ విమర్శించారు. గొర్రెల కొనుగోలు కోసం ప్రభుత్వం నేరుగా డబ్బులను లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. గురువారం సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో సిద్దిపేట - రామాయంపేట జాతీయ రహదారిపై గొర్రెలతో గొల్లకుర్మలు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు నెలల క్రితం డీడీలు కట్టిన తమకు రాష్ట్ర ప్రభుత్వం నేటికీ గొర్రెల పంపిణీ చేయలేదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు లేకుండా ప్రతి లబ్దిదారుడికి నేరుగా ఒక లక్ష 75 వేల రూపాయలు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. 50 ఏళ్లు నిండిన గొర్రెల కాపరులకు ప్రభుత్వం మూడు వేల పెన్షన్ తోపాటు ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి 6 లక్షల ఇన్సూరెన్స్ ప్రకటించాలని కోరారు. గొర్రెలు మేతకు తీసుకువెళ్లడానికి ప్రతి గ్రామంలో ప్రభుత్వం 20 ఎకరాల భూమి కొనుగోలు చేయడంతో పాటు గొర్రెల షెడ్లను నిర్మించి ఇవ్వాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసనతో రోడ్డుపై రాకపోకలు స్తంభించాయి. విషయం తెలుసుకున్న పోలీసుల జోక్యం చేసుకోవడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో జిల్లా గొల్ల కుర్మల సెల్ అధ్యక్షులు గోపాల్ యాదవ్, గొల్ల కుర్మల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాదమల్లు, గొల్ల కుర్మల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండబోయిన రాజు,గొల్ల కుర్మల సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు



నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ మెప్మాలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్‌లకు గౌరవ వేతనాన్ని రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచినందుకు.. జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆర్పీలు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావును గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

గంగమ్మ ఒడిలోకి గణనాథుడు

నవతెలంగాణ-పుల్కల్: మండల కేంద్రంలోని మల్లిఖార్జున్ ఆల యం వద్ద శ్రీ మల్లికార్జున యువజన సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన గణనాథుడిని గురు వారం అంగరంగా వైభవంగా ఊరేగి ంపుతో తీసుకెళ్లి గంగమ్మ ఒడికి చేర్చారు. రకం కాల విద్యుత్ దీపాలతో సుందరంగా ముస్తా బు చేసి.. నిమజ్జనాన్ని సంబురంగా చేపట్టారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో జట్టుకు సరస్వతీ కాన్వెంట్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

అభినందించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

నవతెలంగాణ - మెదక్



రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు మెదక్ పట్టణంలోని సరస్వతీ కాన్వెంట్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. మెదక్ పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన జిల్లా స్థాయి అండర్ 14 బాలికల విభాగంలో పాఠశాల విద్యార్థులు చెరిష్మిక, సోనాలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సుమిత్ర ప్రభాకర్ గురువారం తెలిపారు. విద్యార్థులను మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డితో పాటు పాఠశాల డైరెక్టర్లు కర్ణి దత్తు, శ్రీవిద్య, స్కూల్స్ టీచర్లు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి మెదక్ జిల్లా కు పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో పిఈటి కుమార్, కుమార్ గౌడ్ లు ఉన్నారు.

ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా 3కే రన్



నవతెలంగాణ-సంగారెడ్డి

సెప్టెంబర్ 29న ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా హెూప్ న్యూరో అండ్ కార్డియాక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం 3 కే రన్ నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా జడ్పీ సీఈవో ఎల్లయ్య జాతీయ జెండా ఊపి ఈ రన్‌ను ప్రారంభించారు. ఐబి నుంచి దొడ్డి కొమురయ్య విగ్రహం వరకు 500 మందికి పైగా ఈ రన్‌లో పాల్గొన్నారు. జూంబా డ్యాన్సులు, చిన్న పిల్లల పేరిణీ నృత్యంతో ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటుచేసిన సభలో జడ్పీ సీఈవో మాట్లాడుతూ ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా హెూప్ న్యూరో యాజమాన్యం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని చేయాలన్నారు. ఆసుపత్రి స్పెషలిస్ట్ న్యూరో సర్జన్ డాక్టర్.కృష్ణమూర్తి మాట్లాడుతూ హాస్పిటల్‌లో నేటి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని సంగారెడ్డి పరిసర ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ అనిల్ గుండె సంబంధిత సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు. యువజన సంఘాల అధ్యక్షులు కూన వేణు, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్యం, ఎంపీటీసీ నందకిషోర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

స్వామినాథన్ మృతి రైతాంగానికి తీరని లోటు

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి యాదవరెడ్డి, అధ్యక్షులు రాజయ్య

నవతెలంగాణ-సంగారెడ్డి

హరిత విప్లవ పితామహుడు ఎమ్మెస్ స్వామినాథన్ అకాల మరణం దేశ రైతాంగానికి తీరని లోటని రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యాదవ రెడ్డి, రాజయ్య గురువారం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న వ్యవసాయం సంక్షోభం నుంచి గట్టెక్కడానికి.. రైతుల మూస పద్ధతి నుంచి కొత్త వంగడాలను సృష్టించి హరిత విప్లవానికి నాంది పలికిన మహోన్నతుడు ఎమ్మెస్ స్వామినాథన్ అని కొనియాడారు. ఆయనకు ఘనమైన నివాళులు అర్పిస్తున్నట్టు.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మత్స్యకారులకు గౌరవెల్లి ప్రాజెక్టు వరం

స్టేట్ మత్స్యకార సమైక్య చైర్మన్ పిట్టల రవీందర్

నవతెలంగాణ-అక్కన్నపేట



గౌరవెల్లి ప్రాజెక్టు అక్కన్నపేట మండలంలోని మత్స్యకారులకు ఒక వరమని తెలంగాణ మత్స్యకార సమైక్య చైర్మన్ పిట్టల రవీందర్ అన్నారు. గురువారం గౌరవెల్లి ప్రాజెక్టును సందర్శించిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ సారధ్యంలో గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తవడం ఆనందదాయకమన్నారు. త్వరలోనే పర్యావరణ శాఖ అనుమతులు పొంది ప్రాజెక్టులోకి పూర్తి నీరు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గానికి గౌరవెల్లి ప్రాజెక్టు ఎంతో ఉపయోగపడుతుందని, మత్స్యకారుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందని తెలియజేశారు. ప్రాజెక్టు కోసం భూములు, సర్వస్వాన్ని త్యాగం చేసిన నిర్వాసితులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముదిరాజ్ సంఘ నాయకులు నారదాసు ఈశ్వర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు, మాల కనకయ్య, పెసరు కుమారస్వామి, భాషవేణి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ఎంపీ



నవ తెలంగాణ మిరుదొడ్డి

నేనున్నానంటూ పేదలకు అండగా ఉన్న నాయకుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు రాజ మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో పేదల సమస్యలను పరిష్కరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్న వారికి అండగా ఉండడం కొత్త ప్రభాకర్ రెడ్డి లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తుందన్నారు. ప్రతి గ్రామ గ్రామానికి మంత్రి హరీష్ రావు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల సహకారంతో నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. మిరుదొడ్డిలో కర్ణాకర్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారని తెలియడంతో వెంటనే ఆయనను పరామర్శించడంతో పాటు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారని తెలిపారు.

సీఎం కేసీఆర్ గెలుపు కోసం గ్రామాల్లో ఏకగ్రీవ తీర్మానాలు



నవ తెలంగాణ- గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మూడోసారి గజ్వేల్ నుంచే పోటీ చేస్తానని ప్రకటించడంతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ రంగాలకు చెందిన వ్యాపార సంస్థలు ఏకగ్రీవ తీర్మానంతో ఇప్పటికే ముందుకు వచ్చాయని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. గురువారం ఆయన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్యవైశ్య, గౌడ సంఘం, ఆర్య కటిక సమాజంతో పాటు అనేక సంఘాలు ముఖ్యమంత్రి కేసీఆర్ గెలుపు కోసం ముందు ఉంటామని వస్తున్నట్లు చెప్పారు. ప్రధాన ప్రత్యక్ష పార్టీలు కాంగ్రెస్, బిజెపి నాయకులకు కేసీఆర్ మీద విమర్శ చేసే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి దమ్ము ధైర్యం ఉంటే గజ్వేల్ నుండి పోటీ చేస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు అధికారంలో ఉండి గజ్వేల్ అసెంబ్లీ నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేలే పరిపాలించినా ఒరగబెట్టింది ఏముందని విమర్శించారు. 2014, 2018 ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుండి గెలిచి గజ్వేల్ రూపురేఖలు మార్చారన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు వచ్చే ఎన్నికల్లో పోలింగ్ ఏజెంట్ కూడా దొరకదన్నారు.

ప్రతాప్‌రెడ్డికి పలువురి నివాళ్లు..

నవతెలంగాణ-జహీరాబాద్



పస్తాపూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు ప్రతాప్‌రెడ్డి వర్థంతి కార్యక్రమాన్ని జహీరాబాద్‌లోని ఎస్‌వీ కన్వెన్షన్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీమంత్రి డాక్టర్ ఎ.చంద్ర శేఖర్, డాక్టర్ ఉజ్వల్ రెడ్డిలు ప్రతాప్‌రెడ్డి చిత్రపటానికి నివాళ్లర్పించి.. ఆయన కుమారుడు శక్లావర్ధన్ రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాసేవ చేసిన నాయకులను ఎల్లవేళలా గుర్తు పెట్టుకుంటారని.. ప్రతాప్‌రెడ్డి ప్రజా నాయకుడు కాబట్టే ఈరోజు ఇంత పెద్ద ఎత్తున వచ్చి ఆయనకు నివాళ్లర్పిస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గిరిధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ మాన్‌కాల్ సుభాష్ గుప్తా, మాజీ ఎంపీపీ విజయ కుమార్, గుండప్ప యాదవ్, భాస్కర్, బాబీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్‌రెడ్డి, రాములు యాదవ్, మహమ్మద్ జావీద్, మక్షుద్, భీమన్న, నర్సింలు, హర్షద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ

నవతెలంగాణ-గుమ్మడిదల



స్వాతంత్ర సమరయోధుడు, యువతకు స్ఫూర్తి ప్రదాత భగత్‌సింగ్ కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసి.. గురువారం ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర పోరాటంలో భగత్ సింగ్ చేసిన సేవలను స్మరించుకుని ఘన నివాళ్లర్పిం చారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామంలో స్వతంత్ర సమరయోధుల విగ్రహాల ఏర్పాటుతో.. యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, సర్పంచ్ ఆలేటి నవీన శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, ఎంపీటీసీ సురభి నాగేందర్ గౌడ్, పాలకవర్గం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రూ.25 కోట్ల అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్‌లో నేడు(శుక్రవారం) రూ. 5 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరగనున్నదని కార్పొరేటర్ పుష్ప నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. డివిజన్లోని శ్రీనివాస్ నగర్, సాయి నగర్, మల్లికార్జున్ నగర్, మయూరి నగర్, కాకతీయ నగర్, అశోక్ నగర్, కానుకుంట, శ్రీ సాయి నగర్ కాలనీలలో సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మల్టీపర్పస్ హాల్ మొదలగు కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నారన్నారు.

నేడు పుల్కల్ మండలానికి ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్ రాక

నవతెలంగాణ-పుల్కల్

నేడు పుల్కల్ మండలానికి అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, జెడ్పి చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి రానున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మాచర్ల విజయకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 12 గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్టు పేర్కొన్నారు. కాగా అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు.



మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో చింతా ప్రభాకర్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని దారుసలం పెద్ద మసీద్ వద్ద గురువారం జరిగిన మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తదనంతరం మైనార్టీ నాయకులు ఏర్పాటు చేసిన గేట్టు గెదర్‌లో పాల్గొన్నా రు. చింతా ప్రభాకర్‌కు మైనార్టీ నాయకులు పూలమాల వేసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి, సీడీసీ మాజీ చైర్మెన్ విజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రవి, పట్టణాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు కార్యదర్శి పెరమళ్ళ నర్సింలు ,కంది జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, మైనార్టీ టౌన్ ప్రసిడెంట్ షేక్ అంజద్ ,చేర్యాల ప్రభాకర్ యూనిస్, మసూద్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



గణనాథులను దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-అమీన్‌పూర్

వినాయక నవరాత్రులను పురస్కరించుకొని అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో నెలకొల్పిన గణనాథుడి మండపాలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సతీసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్‌చైర్మెన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..

నవతెలంగాణ-జహీరాబాద్

కోహిర్ మండలం మనియాలపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలే కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు నర్సింలు యాదవ్, సర్పంచ్ వెంకటరామ్ రెడ్డి, కోహిర్-4, ఎంపీటీసీ రచెల్ రాజ్ కుమార్ మాజీ సర్పంచ్ ఖదీర్, నాయకులు ప్రసాద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



రికార్డు ధర పలికిన బాలాజీ నగర్ గణేశుడి లడ్డూ

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని బాలాజీ నగర్‌లో బాలాజీ నగర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్‌డి లడ్డూ వేలం పాటలో రికార్డు ధర పలికింది. మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో స్థానిక కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి రూ.2.96 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సుజాత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. వేలంపాటల్లో లడ్డు దక్కించుకో వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆ గణనాథుడి ఆశీర్వాదాలు తమ కుటుంబం, బొల్లారం మున్సిపల్ పట్టణ ప్రజల ఉండాలని కోరుకున్నారు. కొలను బాల్ రెడ్డి మాట్లాడు తూ.. బాలాజీ నగర్ గణేష్ ఎంతో ప్రసిద్ధి చెందినద న్నారు. కాగా గుండ్ల మహేందర్ రెడ్డి లడ్డూ దక్కించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గణేశుడి ఆశీస్సులు వారి కుటుంబం పై తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు, బాలాజీ నగర్ కాలనీవాసులు, మున్సిపల్ పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అబ్బెంద ఐకేపీ సీసీని సస్పెండ్ చేయాలిలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలంలోని అబ్బెంద గ్రామంలో భాగ్యవతి గ్రూపు సభ్యులకు తెలియకుండానే రూ.8లక్షలు డ్రా చేసిన ఐకేపీ సీసీని వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఐ(ఎం) ఏరియా కన్వీనర్ చిరంజీవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాగ్యవతి గ్రూపునకు సంబంధించి గతంలో లోన్ డబ్బులు ఉండగా.. మొత్తం చెల్లించి క్లియర్ చేశారన్నారు. అయితే వారు మళ్లీ లోన్ తీసుకోలేదు. కాగా సీసీ మాత్రం గ్రూపు సభ్యులు లోన్ తీసుకున్నట్టు తప్పుడు సంతకాలు సేకరించి.. గతేడాది అక్టోబర్ నెలలో రూ.8లక్షలను ఎవరికీ తెలియకుండా డ్రా చేశాడన్నారు. కాగా ఇటీవలే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పావుల వడ్డీ డబ్బులు కోసం ఆ గ్రూప్ సభ్యులు బ్యాంకుకు వెళ్తే.. అసలు విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. గ్రూపు సభ్యులకు తెలియకుండా లోన్ డబ్బులు తీసుకున్న సీసీని వెంటనే సస్పెండ్ చేయాలని చిరంజీవి డిమాండ్ చేశారు.

మహిళల, బాలికల భద్రతకు భరోసా

- భరోసా 3వ వార్షికోత్సవ కార్యక్రమంలో సిబ్బంది సేవలను కొనికయాడిన అదనపు ఎస్పీ పి.అశోక్

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లాలో భరోసా సెంటర్ ప్రారంభమై నేటితో మూడు వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు ఎస్పీ పి. అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల భద్రతను దృష్టిలో పెట్టుకుని వివిధ జిల్లాలో భరోసా సెంటర్స్‌ను ఏర్పాటు చేశారన్నారు. భరోసా సెంటర్ సిబ్బంది సేవలు మరువలేనివాని, వారు భాదిత మహిళలను హక్కున చేర్చుకొని వారికి కొండత అండనిస్తున్నారన్నారు. సత్వర న్యాయం చేకూరేలా సేవలందిస్తున్నారని కొనియాడారు. కౌన్సెలింగ్ ఇప్పించి ఎంతోమంది భాదితులకు అండగా నిలిచారన్నారు. ముఖ్యంగా పోక్సో, లైంగాక దాడి కేసుల్లో భాదిత మహిళలకు అన్ని రకాల సేవలు (మెడికల్, లీగల్, కౌన్సెల్లింగ్ మరియు కాంపెన్సేషన్) అందేలా ఈ భరోసా సెంటర్ చూస్తున్నదన్నారు. జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, సిడబ్ల్యుసి, సఖి సెంటర్ తదితర డిపార్ట్మెంట్ అధికారుల సహకారంతో గత మూడేండ్ల నుండి ఇప్పటివరకు నమోదైన 323 పోక్సో లైంగికదాడి కేసుల్లో బాధితులకు రూ.76,00,000 కాంపెన్సేషన్ ఇప్పించడం జరిగిందన్నారు. బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం వహించవద్దని.. రాత్రి పగలు తేడా లేకుండా ఎల్లవేళా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి డీఎస్పీ రమేష్ కుమారు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహేష్ గౌడ్, సంగారెడ్డి టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, మహిళ పీఎస్ ఎస్సై పూలబాయ్, భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో మఠం బిక్షపతి



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట బృందావన్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ మఠం బిక్షపతి ముఖ్యఅతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్ర మాలను నిర్వహించారు. సాయంత్రం బృందావన్ కాలనీ తోపాటు జోగిపేట పట్టణంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి.. వినాయక విగ్రహాలను అంగరంగ వైభవంగా ఊరేగింపుగా తీసుకెళ్లి అందోల్ పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మెన్ ప్రవీణ్, కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, కోరబోయిన నాగరాజు, రంగా సురేష్, జోగిపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పి. శివ శేఖర్, జోగిపేట మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, ఏజీపీ వర్మ, మాజీ ఎంపీపీ రామా గౌడ్, మాజీ మార్కెట్ చైర్మెన్ మల్లికార్జున్ గుప్తా, బృందావన్ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు ఆల్లె శ్రీకాంత్, సత్య ప్రకాష్, కోఆప్షన్ సభ్యులు ఫైజల్, బీఆర్ఎస్ నాయకులు ఉల్వల వెంకటేష్, బిర్లా శంకర్, ఉస నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దేశానికి కావలసింది భగత్‌సింగ్‌లే..





నవతెలంగాణ-జహీరాబాద్

భగత్‌సింగ్ 116వ జయంతి సందర్భంగా జహీరాబాద్‌లోని ఎస్సీ కళాశాల హాస్టల్‌లో జహీరాబాద్ ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సెమినార్ నిర్వ హించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈసందర్భంగా ఏరియా కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ.. దేశ స్వతంత్ర్యం కోసం ఉరికంబాన్ని ముద్దాడిన వీరుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. విద్యా రంగం సమస్యలపై ఆయన స్ఫూర్తితో విద్యార్థులు పోరాడా లన్నారు. విద్యా రంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలం భిస్తున్నా విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థులు ఉద్యమాల బాట పట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు హరీష్, మల్లేష్, దుర్గాప్రసాద్, గణేష్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : కొత్త విద్యుత్ ఆఫీస్ వద్ద గల షహీద్ భగత్‌సింగ్ విగ్రహానికి బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు పూలమాలవేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ అతిచిన్న వయసులోనే ఉరికంభం ఎక్కాడన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వెంకట నరసింహారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ మందుల నాగరాజ్, కసిని వాసు, దోమల విజయకుమార్, ఏబీవీపీ శ్రీకాంత్, శివంగుల నాగరాజ్, శ్రీనివాస్ రెడ్డి, బిక్షపతి, సూర్య నాయక్, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలోని భగత్‌సింగ్ విగ్రహానికి ఏబీవీపీ సంగారెడ్డి శాఖ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆకాష్ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ స్ఫూర్తి భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకుని.. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్‌డి జిల్లా కన్వీనర్ రాజు, వెంకట్‌రెడ్డి, దినేష్, నిఖిల్, మహేష్, శివ పాల్గొన్నారు.

ఆశాలకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనమివ్వాలి







నవతెలంగాణ-హత్నూర

స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం నాలుగోరోజు ఆశా వర్కర్లు సమ్మెలో పాల్గొని మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. గ్రామీణ స్థాయిలో గర్భిణులకు, చిన్నపిల్లలకు, బాలింతలకు సంపూర్ణ ఆరోగ్యం విషయంలో తాము ఎంతో కృషి చేస్తున్నామని.. అలాంటి తమను ప్రభుత్వం గుర్తించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి.. తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు స్రవంతి జిల్లా సభ్యులు లక్ష్మీ నరసమ్మ, లావణ్య, సద్గుణ, భార్గవి, శకుంతల, మంజుల, భాషమ్మ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : నాలుగో రోజు సమ్మెలో ఆశా వర్కర్లు మాట్లాడుతూ.. తమకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య తెలంగాణలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న తమను ప్రభుత్వం విస్మరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా తమ న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు ఎలిశమ్మ, భారతి, లక్ష్మి, సాయవ్వ, సుజాత, తులసి, రేష్మ బేగం, కవిత తదితరులు పాల్గొన్నారు.

పటపల్లి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు, ఆశా వర్కర్లు వేర్వేరుగా టెంట్లు వేసుకుని సమ్మెను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ.. గత 18 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. అలాగే ఆశాలు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే స్పందించి.. తమ న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలమణి, పోతుల బొగుడ జయమ్మ, బూత్కూర్ అనూషమ్మ, షాద్నగర్ ఆశ వర్కర్లు గంగామణి, ఖాదిరాబాద్ సుమిత్ర, రోజా, గొర్రెకల్ తదితర గ్రామాల వారు పాల్గొన్నారు.

రేపటి 'ఛలో హైదరాబాద్'ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన కోసం రేపు(శనివారం) నిర్వహించ తలపెట్టిన 'ఛలో హైదరాబాద్' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు తొపాజి అనంత కృష్ణ పిలుపునిచ్చారు. ఆ సంఘం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను సాధించుకోవడానికి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమం వాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రేపు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద నిర్వహిస్తున్న నిరసన దీక్షలో సంగారెడ్డి జిల్లా నుండి ఆర్యవైశ్య బంధువులు, మిత్రులు, అనుబంధ సంఘాల బాధ్యులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. పేద ఆర్య వైశ్యులకు వైశ్య బంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున సంగారెడ్డి నుండి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు జూకంటి లక్ష్మణ్ గుప్త, జిల్లా అధ్యక్షులు మునిగాల మాణిక్ ప్రభు గుప్తా, గౌరవాధ్యక్షులు మ్యాడం రాధా కిషన్, అధ్యక్షులు పాంపాటి కృష్ణమూర్తి, కార్యదర్శి కొంపల్లి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- 13 పంచాయతీల్లో రూ.8.45 కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-జిన్నారం



ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ పల్లెలు నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశంలోనే అత్యుత్తమ పంచాయతీలుగా అవార్డులు అందుకుంటున్నాయని.. అభివృద్ధి ప్రదాతగా సీఎం కేసీఆర్ నిలిచారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని 13 గ్రామపంచాయతీలలో రూ.8 కోట్ల 45 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు గురువారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఊట్లలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలాగే మండలంలోని శివనగర్, జిన్నారం, నల్తూరు, కొడకంచి, ఊట్ల లక్ష్మీపతి గూడెం, కాజి పల్లి, మంగంపేట, జగంపేట, సొలక్ పల్లి, రాళ్లకత్వ జిన్నారం, గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. పూర్తి పారదర్శకతతో ప్రణాళికాబద్ధంగా గ్రామాలకు నిధులను కేటాయిస్తూ అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. నియోజకవర్గంలోని 40 గ్రామ పంచాయతీలకు సొంత నిధులతో ట్రాక్టర్లు అందజేయడంతోపాటు, ప్రభుత్వం అందించే నిధులతో పాటు జీవీఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఆయా గ్రామపంచాయతీల ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ ప్రతినిధులు ఎమ్మెల్యేకు ఆత్మీయ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎంపీటీసీ వెంకటేష్ గౌడ్, ఎంపీపీ రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవే నా లక్ష్యం



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్టు ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ వై.నరోత్తం అన్నారు. మొగుడంపల్లి మండలం ఔరంగ్‌నగర్ గ్రామంలో గురువారం ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నరోత్తం మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్య మంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, నాయకులు హైదర్ పటేల్, సర్పంచ్ టెలికం అడ్వైజరి కమిటీ సభ్యులు శంకర్ నాయక్, సర్పంచ్ గోపాల్ రాథోడ్, నాయకులు రఫియోద్దీన్, వినాయక్‌రెడ్డి, వై.తరుణ్, గోపాల్, పాండురంగా రెడ్డి, రాములు, జాకీర్ పటేల్, మహ్మద్ షరీఫ్, సిద్దన్న, మహ్మద్ ఖాజా, శ్రీకాంత్, సిద్దురెడ్డి, చెంగల్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



మోతీమాత దర్శనం చేసుకున్న వై.నరోత్తం

మొగుడంపల్లి మండలం ఉప్పర్‌పల్లి తాండాలో గల శ్రీ మోతి మాతను ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ వై.నరోత్తం గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పట్లోళ్ల విజయ్ మోహన్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ కిషన్ పవర్, బీఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ డైరెక్టర్ శంకర్ నాయక్, మహ్మద్ యూసుఫ్ వినాయక్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

భూముల సారవంతంతో అధిక దిగుబడులు

నవతెలంగాణ-జహీరాబాద్



భూములను సారవంతం చేసుకుంటే అధిక దిగుబడి సాధ్యమవుతుందని కేవీకే శాస్త్రవేత్త ఈ.స్వామి అన్నారు. డీడీఎస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నాబార్డ్ సహకారంతో గురువారం జీవన ఉపాధి మరియు వ్యవస్థాపకత అభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.. భూ పరిరక్షణ కోసం ఎలాంటి పద్ధతులు వాడాలి.. రసాయన ఎరువులు వాడటంతో భూమికి, మనకు ఎలాంటి సమస్యలు వస్తున్నాయో వివరించారు. సేంద్రియ ఎరువులతోనే వాటిని ఎదుర్కొవచ్చని తెలిపారు. అనంతరం భూసారా పరీక్ష ప్రాముఖ్యత, మట్టిన మూనాలు ఎలా తీసుకోవాలి అనే దానిమీద ప్రథమ శ్రేణి ప్రదర్శన నిర్వహించారు. ఆ తర్వాత డీడీఎస్ విత్తన సంరక్షకురాలు లక్ష్మీమ్మ.. పాత పంటలైన జొన్నలు, కొర్రలు, సామలు, ఊదలు, రాగులు సజ్జలు సంప్రదాయాలు పద్ధతులతో ఏ విధంగా నిల్వ చేసుకోవాలి.. చిరుధాన్యాల పంటలు పండిచడంలో ఆమెకు ఉన్న అనుభవాలను రైతులకు వివరించారు. అనంతరం డీడీఎస్ సూపర్‌వైజర్ పూలమ్మ చిరుధాన్యాలతో సజ్జ లడ్డు, సమా కిచిడి ఎలా తయారీ చేసుకోవాలనే విషయాలను రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమం లో కేవీకే సిబ్బంది జగన్ మరియు కంగ్టి, ఝరాసంగం మండల మహిళా రైతులు పాల్గొన్నారు.

18వ రోజుకు అంగన్వాడీల సమ్మె





నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

అంగన్వాడీల సమ్మెలో భాగంగా 18వ రోజైన గురువారం నారాయణఖేడ్ ఆర్డీఓ కార్యాలయం నుంచి రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా తమకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఒకవేళ ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరి, వీణకు మారి, శాంతాబాయి పూలమ్మ విద్యవతి స్వరూప, అనురాధ, సత్య నిర్మల, లక్ష్మి పుణ్యవతి, శ్యామల, పద్మ, అనిత, బాలమణి, స్వరూప, లక్ష్మి నాగమణి తదితరులు పాల్గొన్నారు

జోగిపేట : 18వ రోజు సమ్మె చేపట్టిన అంగన్వాడీలకు అందోల్ నియోజకవర్గం బీజేపీ నాయకులు, మాజీ జెడ్పీ చైర్మెన్ బాలయ్య, మానయ్య, వెంకటరమణ, ఆంజనేయులు తదితరులు గురువారం సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు ఇందిరా, శేఖమ్మ, పార్వతి, స్వరూప, శశికళ, శోభారాణి, హిమబిందు, అరుణ, జయమ్మ బాలమణి, ఈశ్వరమ్మ సాయమ్మ, సుమిత్ర, ప్రమీల, సావిత్రి పాల్గొన్నారు.

ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు

నవతెలంగాణ-జహీరాబాద్



నవయుగ కవి చక్రవర్తి, కవికోకిల, విశ్వనరుడు గుర్రం జాషువా 128వ జయంతి వేడుకలను జహీరాబాద్ ఎమ్మెస్పీ, ఎమ్మార్పీయస్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెస్పీ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ అబ్రహం మాదిగ మాట్లాడుతూ.. 'కుల మతాలు గీచుకున్న గీతలన్ జొచ్చి పంజరాన గట్టువడన్, నిఖిల లోక మెట్లు నిర్ణయించినన్ తరుగులేదు.. విశ్వనరుడన్ నేను' అంటూ కుండ బద్దలు కొట్టినట్టు మనువాదాన్ని ఎండగట్టి, వారి కుటిల నీతిని ప్రజా కోర్టులో నిలబెట్టిన ఘనపాటి మహాకవి గుర్రం జాషువా అన్నారు. తెలుగు సాహిత్యంలో గుర్రం జాషువాతో సరి పోల్చదగిన కవులు ఇప్పటికీ జన్మించలేదంటే అది అతిశయోక్తి కాదన్నారు. ఆయన రచనలను ప్రాపంచిక భాషల్లోకి తర్జుమా చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ జిల్లా కార్యదర్శి ఉల్లాస్ మాదిగ, ఎమ్మెస్పీ జహీరాబాద్ కన్వీనర్ జైరాజ్, నాయకులు సుకుమార్, రజీని, మోహన్, నర్సింములు, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



మున్సిపల్ పరిధిలోని కేబీఆర్ కాలనీలో వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఆయ న్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వేణుపాల్ రెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదయ్య గౌడ్, మహేం దర్‌రెడ్డి, సత్యన్నారాయణ, వెంకటేశ్వర రావు, నిర్వాహకులు వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటరెడ్డి, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
3
శుక్రవారం | 29 సెప్టెంబరు 2023 | www.navatelangana.com

ఘనంగా భగత్ సింగ్ 116జయంతి వేడుకలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు జగన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 116వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ భగత్ సింగ్ 13 ఏళ్లకే స్వాతంత్రం కోసం అడుగు వేశాడని. బ్రిటిష్ గుండెల్లో రైళ్ల పరిగెత్తించి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవీరుడన్నారు. దేశ స్వాతంత్రం కోసం 23 ఏళ్లకు తన ప్రాణాన్ని అర్పించాడన్నారు. విద్యార్థులు యువత భగత్ సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక పాలన పైన పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వేణు, అజయ్, కుమార్, గ్రామస్తులు, కొమ్మాట కిషన్, కొమ్మాట నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో జట్టుకు ఎంపికైన సరస్వతి కాన్వెంట్ విద్యార్థులు

విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



నవ తెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు మెదక్ పట్టణంలోని సరస్వతి కాన్వెంట్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. మెదక్ పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన జిల్లా స్థాయి అండర్ -14 బాలికల విభాగంలో పాఠశాల విద్యార్థులైన చెరిష్మిక, సోనాలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపాల్ సుమిత్ర ప్రభాకర్ తెలిపారు. విద్యార్థులను మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డితో పాటు పాఠశాల డైరెక్టర్లు కర్నె దత్, శ్రీవిద్య, స్కూల్స్ టీచర్లు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి మెదక్ జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో పిఈటి కుమార్, కుమార్ గౌడ్‌లు ఉన్నారు.

30న మెదక్‌లో జాతీయ మాల మహానాడు సమావేశం



నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ టీఎన్జీవో భవన్‌లో ఈ నెల 30వ తేది శనివారం మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ మాల మహానాడు సమావేశం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు కల్లూరు సంజీవ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి, బైరి రమేష్ , రాష్ట్ర కోఆర్డినేటర్ రాకం శ్రీరాములు రానున్నారని తెలిపారు. మాల మహానాడు అధ్యక్షులు కార్యదర్శులు, యువజన విభాగం అధ్యక్ష కార్యదర్శులు, మండలాల అధ్యక్ష, కార్యదర్శులు యువజన విభాగం అధ్యక్ష కార్యదర్శులు. అనుబంధ సంస్థ సంఘాల నాయకులు సకాలంలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గుమ్ముల రాములు బీఆర్ఎస్ కార్యకర్త భార్య గుమ్ముల సత్యవ్వ చనిపోయారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి ఎంపీపీ సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దేసిటి సిద్ధ రాములు, మండల పార్టీ ప్రెసిడెంట్ పరుపాటి సుధాకర్ రెడ్డి, బక్కన గారి వెంకటేష్ , గొల్ల నాగేష్ ,గుమ్ముల మైసయ్య, గుమ్ముల సిద్ధ రాములు, పోల్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు

సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి

నవతెలంగాణ-మద్దూరు

సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండలంలోని రెడ్యా నాయక్ తండాలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. అలాగే గ్రామంలో బాల్య వివాహాలు చేయవద్దని సూచించారు. తండాల్లో గుడుంబా తయారు చేస్తే ఎక్సైజ్ శాఖతో పాటు పోలీసులు కూడా కేసులు చేస్తారని హెచ్చరించారు. గుడుంబా తయారు చేసి ప్రజలు కేసుల పాలు కావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మద్దూరు జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, సర్పంచులు ధారావత్ శివలాల్, దోమ బాలమణి బాలకృష్ణ, కూకట్ల బాలరాజు యాదవ్ పాల్గొన్నారు

పల్లాను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-మద్దూరు

ఎమ్మెల్సీ రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డిని దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బురుజు ఫోటోను బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఇమ్మడి సంజీవరెడ్డి, ఎంపీటీసీ నందన బోయిన నర్సింలు, గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి పురుషోత్తం, నాయకులు ఇమ్మడి భాస్కర్ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు

విఘ్నేశ్వరుడికి పులిమామిడి రాజు ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-సదాశివపేట

పీఎంఆర్ యువసేన నాయకుడు హరీష్‌కుమార్ కుమారుడి జన్మదినాన్ని పురస్కరించుకొని ఉషా కిరణ్ యూత్ వారు ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, పీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులి మామిడి రాజు ముదిరాజ్ పాల్గొని బాలుడిని ఆశీర్వదిం చాడు. మార్వాడి హనుమాన్ వినాయక్ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే సంగారెడ్డి మరియు సదాశివపేట పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించి శ్రీ విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడు ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు.

ముదిరాజులు రాజకీయంగా ఎదగాలి



నవతెలంగాణ-పుల్కల్ : ముదిరాజులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ముదిరాజ్ సంఘం కన్వీనర్ మహేష్ బాబు అన్నారు. బస్వాపూర్ గ్రామ శివారులో ఉన్న కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన మండల ముదిరాజుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముదిరాజులను వెంటనే బీసీ(ఏ) లోకి మార్చాలన్నారు. గౌడ కులస్తులకు ఇస్తున్న పెన్షన్ పథకాన్ని మత్స్యకారులకు కూడా అమలు చేయాలన్నారు. పట్టిన చేపలను నిల్వ ఉంచేందుకు ప్రతీ మండల కేంద్రంలో మత్స్యకారులకు ప్రత్యేక భవనాన్ని ఏర్పాటు చేయాలన్నారు. రాజకీయాల్లో ముదిరాజులకు సముచిత స్థానం కల్పించాలన్నారు. రైతు బీమా మాదిరిగా మత్స్యకారులు ప్రమాదవశాత్తు చనిపోతే వారికి కూడా ఐదు లక్షల బీమా వర్తింపజేయాలన్నారు. అలాగే ముదిరాజులకు 10 ఎమ్మెల్యే, ఐదు ఎంపీ సీట్లను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌటకూర్ మండల కన్వీనర్ సారా గోవర్ధన్, పుల్కల్ మండల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బోయిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు లస్కరి ఆంజనేయులు, నాయకులు శివ రత్నం, శ్రీనివాస్, రాము, మాజీ ఉపసర్పంచ్ నంది కంటి శ్రీనివాస్, రాంచందర్, మన్నే విట్టల్, రాము, మహేష్ పాల్గొన్నారు.

యువతకు మార్గదర్శకుడు భగత్‌సింగ్



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఇంక్విలాబ్ జిందాబాద్ అంటు నినదించి దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా విడిచిన యోధుడు యువతకు మార్గ దర్శ కుడు భగత్‌సింగ్ అని పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ, బీజేపీ ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని ఇస్నాపూర్ చౌరస్తాలో 'తిరంగా యూత్ ఆఫ్ ఇండియా' ఆధ్వ ర్య ంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూల మా ల వేసి ఘనంగా నివాళులర్పించారు. తిరంగా యూత్ ఆఫ్ ఇండియా సభ్యులు, ఎస్ఆర్‌కే యువసేన సభ్యులు పాల్గొన్నారు.

30న ఎస్‌జిఎఫ్ క్రీడలు



నవతెలంగాణ-సిద్దిపేట : గురువారం ఎల్లంకి కళాశాల మైదానంలో జరుగుతున్న ఎస్‌జిఎఫ్ క్రీడలు వర్షం కారణం గా నిలిచిపోయాయని జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రటరీ రామేశ్వర్ రెడ్డి తెలిపారు. వర్షం కారణంగా నిలిచి పోయిన మ్యాచులు తిరిగి ఈ నెల 30వ తేదిన ఏల్లంకి కాలేజ్ గ్రౌండులోనే నిర్వహించబడునని ఆయన తెలిపారు. క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు గమనించాలని సూచించారు.

శ్రీహరి పదవీ కాలం మరో ఏడాది పాటు పొడగింపు



నవ తెలంగాణ-సిద్దిపేట

ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ అధ్యక్షుడు శ్రీహరియాదవ్ పదవీ కాలం ఈ నె 27తో ముగియగా, మరో సంవత్సరం పాటు పొడగిస్తూ పశు సంవర్థక శాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి అధార్ సిన్హా ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు.

రంగంపేట మెడికల్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేయాలి

- ఆశాలపై అనుచిత వ్యాఖ్యలు తగవు
- సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం



నవతెలంగాణ-కొల్చారం

ఆశావర్కర్ల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సమ్మె నోటీసును తిరస్కరించిన రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ హర్షితను వెంటనే విధుల నుంచి తొలగించాలని సీపీఐ(ఎం) పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రం కొల్చారంలో ఆశావర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆశావర్కర్లు తమ సమ్మె నోటీసును రంగంపేట పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ హర్షితకు ఇవ్వడానికి వెళ్తే సమ్మె నోటీసును తిరస్కరించడంతోపాటు వారి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రజా సంఘాలు ఎవరైనా సరే ఇచ్చిన దరఖాస్తును స్వీకరించాల్సిన భాద్యత అధికారులపై ఉందన్నారు. ఆశావర్కర్లు సమ్మె చేస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని మెడికల్ ఆఫీసర్ వారిని హెచ్చరించడం చట్టరీత్యా నేరమన్నారు. ప్రభుత్వం అనేక రకాల సేవలను ప్రజలకు అందిస్తూ తమ సమస్యల పరిష్కారం కోసం చట్టబద్ధంగా ఆశావర్కర్లు సమ్మె చేస్తుంటే సమ్మె ఎందుకు చేస్తున్నట్లు, మీ చదువుకు ఇప్పుడిచ్చే వేతనమే చాలా ఎక్కువ, ఎవరైనా సమ్మె చేస్తే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని వారిని హెచ్చరించడమే కాకుండా కించపరుస్తూ అవమానించారని మండిపడ్డారు. ఇలాంటి మెడికల్ ఆఫీసర్‌పై జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే కఠిన చర్యలు తీసుకుని విధుల నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఆమెపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశావర్కర్లకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు గీత, సబిత, లక్ష్మీ, రాములమ్మ సంశీల, రాణి, రమ్య, నాశమ్మ కవిత, విజయ, నవనీత, చంద్రకళ, నాగమణి, కవిత తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల వంటావార్పు

- 18వ రోజు కొనసాగిన నిరవధిక సమ్మె





నవతెలంగాణ-మెదక్

అంగన్వాడి ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవదిక సమ్మెలో భాగంగా గురువారం మెదక్ ఆర్డీవో కార్యాలయం ఎదుట వంటా వార్పు కార్యక్రమాన్ని చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పి.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ గత 18 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలన్నారు. పెన్షన్, ఈఎస్ఐ, పీయఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ. 5 లక్షలు చెల్లించాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం యూనియన్లతో చర్చలు జరపాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగులు కోరేది న్యాయమైన డిమాండ్లన్నారు. ఇప్పటికే అంగన్వాడీలపై ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారని, ఇప్పటికైనా తప్పుడు ప్రచారం మానుకోవాలన్నారు. అంగన్వాడీలు సమ్మె చేస్తున్న కారణంగా అంగన్వాడి సెంటర్లలో చిన్న పిల్లలకు, బాలింతలకు పౌష్టికాహార ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతు ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడి సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు, నాయకురాలు రేణుక, వెంకటమ్మ, స్వరూప, శ్యామల, సావిత్రి, ప్రమీల అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

బట్టి విక్రమార్కని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ నియోజకవర్గనికి చెందిన కాంగ్రెస్ నాయకులు సీఎల్పీ నాయకుడు మల్లు బట్టివిక్రమార్కని కలిసి కంఠారెడ్డి తిరుపతిరెడ్డికే టిక్కెట్ ఇవ్వాలని కోరారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కన్న గారి లింగం గౌడ్ మాట్లాడుతూ పార్టీలో చేరని నాయకుడు మైనంపల్లి హన్మంతరావు, రోమిత్‌లకు కాంగ్రెస్ అధిష్టానం టిక్కెట్ కేటాయించారనే వార్తలతో కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవరికి ఎలాంటి హామీ ఇవ్వలేదని, ఖచ్చితంగా పార్టీ కొరకు కష్టపడి పనిచేసిన వారికే టిక్కెట్ కేటాయిస్తామని బట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ మామిళ్ల ఆంజనేయులు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మెదక్ పట్టణ అధ్యక్షుడు గూడూరు ఆంజనేయులు, మండలాల అధ్యక్షులు రామాయంపేట శాంరెడ్డి, గనపూర్ లక్కర్ శ్రీనివాస్ , పాపన్నపేట గోవింద్ నాయక్ , రామాయంపేట పట్టణ అధ్యక్షులు చింతల యాదగిరి నిజాంపేట పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్. మెదక్ మండలం శంకర్ , శ్యామ్ సుందర్, పాపన్నపేట ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, జిల్లా అధికారా ప్రతినిధి శ్రీకాంతప్ప, సుఫీ, మహేష్ పాల్గొన్నారు.

మిలాద్ ఉన్ నబీ సందర్భంగా జెండా ఆవిష్కరణ

ఉద్యోగులకు పండ్ల పంపిణీ



నవతెలంగాణ-నిజాంపేట : అనంత కరుణామయుడు అల్లాహ విశ్వశాంతి నిమిత్తం ఆఖరి ప్రవక్తగా మొహమ్మద్‌ను ఎంపిక చేసుకున్నట్లు ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే ఖురాన్ అనే గ్రంథంలో చెప్పబడ్డాయని జనాబ్ అన్వర్ సాబ్, ఇమామ్ తల్హా అన్నారు. మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో గురువారం ముస్లిం మైనార్టీ సోదరులు జెండావిష్కరణ, రోగులకు పండ్లు పంపిణీ చేసి మీలాద్ ఉన్ నబీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విశ్వం మొత్తానికి ప్రవక్తగా అల్లాహ్ నియమించారని దివ్య ఖురాన్‌లో వివరించడం జరిగిందన్నారు. ఆయన జ్ఞాపకార్థంగా శ్రీనివాస నర్సింగ్ హోమ్‌లో పేషెంట్లకు, వారి బంధువులకు, ఉర్దూ మీడియం హాస్టల్ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సభ్యులు మహమ్మద్ అజ్జర్, మైనోద్దీన్, ఇక్బాల్, నాయబ్, శ్రీనివాస నర్సింగ్ హోమ్ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తులకు ప్రభుత్వం పెద్ద పీట

- ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవ తెలంగాణ-నర్సాపూర్

గౌడ కులస్తులకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న కల్లు డిపో భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ గౌడ కులస్తులు ఈత చెట్లను పెంచుకునేందుకు ప్రభుత్వం భూమిని కేటాయించడం జరుగుతుందన్నారు. గీత కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యంతో పాటు అర్హులైన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే మదన్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, జడ్పి కోఆప్షన్ మెంబర్ మన్సూర్, జిల్లా నాయకులు శ్రీధర్ గుప్తా, గొల్లపల్లి కృష్ణ ,ఉప సర్పంచ్ గణేష్ గౌడ్, గొల్లపల్లి గౌడ సంఘం నాయకులు ఉన్నారు.

వడ్డేపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం



నవ తెలంగాణ-రాయపోల్

పశు సంపదను పెంచుతూ పాల ఉత్పత్తులు మెరుగుపరుస్తూ రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని ఉమ్మడి మెదక్ జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ గనుప లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో పశుగణాభివృద్ధి సంఘం, పశు సంవర్ధక శాఖ సంయుక్తంగా డాక్టర్ సయ్యద్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డేపల్లి గ్రామంలో 36 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు, 4 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు, 33 పశువులకు సాధారణ చికిత్సలు, 3 పశువులకు గర్భధారణ ఎద సూదులు, 26 దూడలకు నట్టల నివారణ మందులు అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం పాడి రైతులకు మూడు అంచల సేవలు అందిస్తున్నది అవి ఏమనగా ఒకటి గోపాలమిత్ర సేవలు, పశువైద్యశాల ద్వారా సేవలు సంచార వాహనాలు 1962 ద్వారా సేవలు అందిస్తుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో 156 గోపాల మిత్రుల ద్వారా దాదాపు 3 లక్షల పశువులకు సేవలు అందిస్తున్నారు. నెల రోజుల నుంచి ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహించి పశువులలో వచ్చే సమస్యలను అధిగమించి పాల దిగుబడులు పెరిగే విధంగా ప్రభుత్వం ఈ శిబిరాలను నిర్వహిస్తున్నారన్నారు. సహకార సంఘాలను ఏర్పరచుకొని విజయ డైరీకి పాలు పోసి ఆర్థికంగా బలోపేతం కావాలని వివరించారు. పశు వైద్య శిబిరాల ముఖ్య ఉద్దేశం మేలు జాతి పశుసంతతిని అభివృద్ధి చేయాలని రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని అలాగే పాల ఉత్పత్తులు పెరిగి విజయ డైరీ సహాయ సహకార సంఘాల ద్వారా పాడి రైతులు ఆర్థిక పురోగతి సాధించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, ఓఎస్ వెంకటయ్య, గోపాలమిత్ర సూపర్వైజర్ భాస్కర్ గౌడ్, గోపాలమిత్ర హర్షద్, స్వామి, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు



నవతెలంగాణ-మెదక్

సంక్షేమాభివృద్ధిని ఆకాంక్షించి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సమక్షంలో మెదక్ మండల పరిధిలోని రాజ్‌పల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. మెదక్‌లో ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా పద్మదేవేందర్ రెడ్డిని గెలిపించుకుంటామని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు. రాజ్ పల్లి గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు యేసయ్య, సంఘ బాధ్యులు నాగరాజు, నారాయణతో పాటు సుమారు 20 మంది పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ లావణ్య రెడ్డి, వైస్ ఎంపీపీ ఆంజనేయులు, సర్పంచ్ ఎలక్షన్ రెడ్డి, ఉపసర్పంచ్ నవీన్, నాయకులు నారాయణ, లక్ష్మీనారాయణ, అనిల్, యాదగిరి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జెడ్పీ చైర్ పర్సన్



నవతెలంగాణ-టేక్మాల్

జిల్లా పరిషత్ నిధులు రూ. 10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌లు శంకుస్థాపన చేశారు. మండల పరిధిలోని చల్లపల్లి గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా ఉండడంతో రహదారి నిర్మాణం కోసం నిధులు కేటాయించి నిర్మాణ పనులు చేపట్టారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి గ్రామాల అభి వృద్ధి కోసం నిధులు కేటాయిస్తూ దఫాలుగా అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి సర్పంచ్ గోపాల్, ఎంపీపీ చింత స్వప్న రవి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్షుల వీరప్ప సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు శ్వేతా చంద్రశేఖర్ రెడ్డి సర్పంచ్లు మండల ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ యశ్వంత్ రెడ్డి, సర్పంచ్ సత్యనారాయణ, శ్రీనివాస్, నాయకులు సలీం, సిద్దయ్య, భాస్కర్, రాజయ్య,, గోవిన్నారి సర్పంచ్ శివకుమార్ మాణయ్య, శ్రీధర్ రెడ్డి, ఉన్నారు,

ఆర్పీలకు వేతన పెంపు హర్షణీయం



నవ తెలంగాణ-సిద్దిపేట

ఆర్పిలకు రూ 2000 వేతన పెంపు నిర్ణయం హర్షణీయమని ఆర్పిల సంఘం జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీమతి, గౌరవ అధ్యక్షులు మంచే నర్సింహులు అన్నారు. మునిసిపల్‌లో పనిచేస్తున్న బీఆర్‌టియు అనుబందమైన ఆర్పి కార్మికులకు రూ 2 వేలు గౌరవ వేతనం పెంచుతూ సీఎం కేసిఆర్ జీవో విడుదల చేయడంతో సీఎం, మంత్రి హరీశ్ రావు, కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, ఆర్థిక మంత్రి హరీశ్ రావు, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీడీ సంఘం సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శోభన్, ఉపాధ్యక్షులు బాలు, ఆర్పిలు, కార్మికులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి సహకారం అందిస్తాం

- ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ముదిరాజ్ సంఘ భవనాన్ని నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. గొల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ముదిరాజ్ సంఘం భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే మదన్ రెడ్డి గురువారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు ఎమ్మెల్యే మదన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్ శ్రీధర్ గుప్తా, శివంపేట మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి బండారి గంగాధర్, గొల్లపల్లి సర్పంచ్ కృష్ణ ,ఉప సర్పంచ్ గణేష్, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేటలో జియో సేవలకు అంతరాయం

నవ తెలంగాణ-నిజాంపేట : మండల కేంద్రంలో గత రెండు రోజులు జియో సిగ్నల్స్ లేకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మేరకు గురువారం నాడు నిజాంపేటలో గత రెండు రోజులు జియో టవర్ ఏజెన్సీకి, స్థల యాజమాన్యానికి మధ్య జరిగిన ఒప్పందంలో తేడాలు రావడం వలన గత రెండు రోజులుగా జియో సిగ్నల్స్ పూర్తి ఆగిపోయాయి. దీంతో గ్రామంలో ఇతర ప్రాంతాల నుంచి ఎలాంటి సమాచారం రావాలన్నా ఆరోగ్య శ్రీ కార్డు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వచ్చిన వారికి మెసేజ్‌లు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఇంటర్‌నెట్ సమస్యతో చాలా ఇబ్బందులకు గురయ్యారు. లాప్‌టాప్ పట్టుకొని పోలాల వద్ద పరుగులు తీశారు. జియో యాజమాన్యం ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

నవతెలంగాణ
సిద్దిపేట
శుక్రవారం | 29 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

సీఎం సహాయనిధి పేదలకు వరం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని బిజీ వెంకటాపూర్ గ్రామానికి చెందిన పోకల చంద్రమ్మ అనారోగ్యం కారణంగా హాస్పిటల్‌లో చేరారు. వైద్యం కోసం అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు అయ్యాయి. గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధికి ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి వద్ద అప్లై చేసుకోగా సీఎం సహాయనిధి చెక్కు రూ.24 వేలు మంజూరైంది. చెక్కును గురువారం గ్రామ సర్పంచ్ మంజుల రమేష్, బిఆరెస్ మండల పార్టీ అధికార ప్రతినిధి చెక్కల పరమేశ్వర్ ముదిరాజ్ లబ్దిదారురాలకు అందజేశారు. సీఎం కెసిఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోకల బాబు, నాయకులు వెంకటేష్, సురేష్, భాను తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ నూతన అధ్యక్షుల నియామకం



నవతెలంగాణ-సిద్దిపేట

నూతన ఎన్ఎస్‌యూఐ సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షులుగా జి.అనిల్ కుమార్, సిద్దిపేట పట్టణ అధ్యక్షులుగా రేగుళ్ల శ్రవణ్ ఎన్నికయ్యారు. వారిని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కో-ఆర్డినటర్ దాసరి రాజు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ బలోపేతానికి కృషి చేయాలని, విద్యార్థుల సమస్యల పై నిరంతరం పోరాడాలని సూచించారు. వీరిని నియమించిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బలమూరి వెంకట్, రాష్ట్ర ఇంచార్జి అక్షయ్ లక్ర కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు బడికోల్ రాకేష్ యాదవ్, నాయకులు రాకేష్, సంతోష్, భాను తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి

- ఎల్లమ్మ చెరువులో మూడు లక్షల చేప పిల్లలు
- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మత్స్యకారుల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. గురువారం హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువులో మూడు లక్షల చేప పిల్లలను రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ , హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ వదిలారు.అనంతరం పోతారం (ఎస్)శుభం గార్డెన్ లో హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాలకు చెందిన మత్స్యకారులకు మత్స్య శాఖ ఆధ్వర్యంలో 1000 మందికి గుర్తింపు కార్డులను హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ లు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో 49,87, 876 చేప పిల్లలను వదులుతున్నట్లు వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి విధంగా సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూన్నారని అన్నారు . సముద్రంలో చేపలు పట్టుకునే మత్స్యకారుల వలె తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారులు చేపలు పట్టుకుంటున్నారని అన్నారు .తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారులకు రాష్ట్రంలోని చెరువులకు ప్రభుత్వం హక్కు కల్పించి చేప పిల్లలను ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందని తెలిపారు. పెరిగిన చేపలను మత్స్యకారులు పట్టుకుని వాటిని అమ్ముకొని వారి యొక్క ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారని తద్వారా గణనీయమైన తలసరి ఆదాయం పెరిగిందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. పురుషుల మత్స్య కారుల సొసైటీ ఉన్నట్లుగానే మహిళలకు కూడా మత్స్యకారుల సొసైటీ ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. మత్స్యకారులకు టూవీలర్లు, ఆటోలు గతంలో అందించినట్లుగా త్వరలో అందిస్తామని అన్నారు . ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకొని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ , మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, ఎంపీపీ లకావత్ మానస సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీల సంక్షేమానికి సీఎం కృషి

- రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు



నవతెలంగాణ -గజ్వేల్

పద్మశాలీల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణం చెందిన పద్మశాలి సంఘం అధ్యక్షులు తలకొక్కుల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో మంత్రిని కలిశారు. గజ్వేల్ పట్టణంలో వచ్చే నెల మూడవ తేదీన ప్రారంభోత్సవాలు ఉండటం వల్ల పద్మశాలి భవనం కూడా ప్రారంభించాలని మంత్రి దృష్టికి తీసుకుపోగా సైవిధంగా స్పందించారు. గజ్వేల్ నియోజకవర్గంలో పద్మశాలి సంఘాలు ఏకతాటి పైకి వచ్చి ఎన్నికల్లో కేసీఆర్ విజయానికి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. పద్మశాలి సంఘం సభ్యులు కోరినట్లు గజ్వేల్ పట్టణంలో మిగిలిన భవనం పనులు పూర్తి చేసినందుకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మూడవ తేదీన అభివృద్ధి పనులు ప్రారంభోత్సవంలో ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన కోరారు. గజ్వేల్ నియోజకవర్గం అన్ని సామాజిక వర్గాలు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే పద్మశాలి సంఘం నాయకులు, కార్య కర్తలు అందరూ ప్రభుత్వ సంక్షేమాలను ప్రజల దరికి తీసుకపోవాలన్నారు. గజ్వేల్ పట్టణంలో ఉన్న పద్మశాలి ఫంక్షన్ హాల్ డైనింగ్ ఆల్, కిచెన్, టాయిలెట్ బ్లాక్ కాంపౌండ్ వాల్ సిసి రోడ్లకు కావలసిన నిధులను వెంటనే మంజూరు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు తలకొక్కుల దుర్గాప్రసాద్, టీ వై ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజు. నాయకులు పూల సత్యం, తుమ్మ శ్రీనివాస్, గుండు లక్ష్మణ్, అడ్వకేట్ కాళీ ప్రసాద్, ఏడిలి శ్రీనివాస్, గాడి పల్లి శ్రీనివాస్, పెంటయ్య, బలరాం, చంద్రం, విజయ్ కుమార్, శ్రీనివాస్, నరేష్, ప్రేమ్ కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సహకారం



నవతెలంగాణ-బెజ్జంకి

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సహకారమందిస్తానని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హామినిచ్చినట్టు వీరాపూర్ దళిత నాయకులు తెలిపారు. గురువారం మండల పరిధిలోని వీరాపూర్ గ్రామంలోని పలువురు దళిత నాయకులు మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను క్యాంపు కార్యాలయలంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తమ విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సానుకూలంగా స్పందించడం హర్షనీయమని దళిత నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.

మండల ఉపాధ్యక్షుడిగా దేవదాస్

బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా వీరాపూర్ గ్రామానికి చెందిన చిలుముల దేవదాస్ నియామకమయ్యారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తన క్యాంపు కార్యాలయ వద్ద దేవదాస్‌కు నియామకపత్రమందజేశారు. తన నియామకానికి సహకరించిన మండల,గ్రామ బీఆర్ఎస్ నాయకులకు దేవదాస్ కృతజ్ఞతలు తెలిపారు.

పీఆర్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులుగా కే రవీందర్‌రెడ్డి



నవతెలంగాణ- సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా కే రవీందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. గురువారం ఆయన మాట్లాడుతూ 27న జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములో ఎన్నికలు జరిగాయని తెలిపారు. ప్రధాన కార్యదర్శి ఎం రాఘవేంద్ర రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు వి.రాంప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎం.డి.గౌసుద్దీన్, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, వి.ప్రభాకర్, ఎం.ఏ. ముతాలిఫ్ ఎన్నికైనట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఏ.సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎన్.నందకుమార్, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు అధ్యక్షతన, ఎన్నికల అధికారిగా డి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయని తెలిపారు.

గణేష్ మండపాలను సందర్శించిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట, మద్దూరు మండలాల్లోని రెడ్యానాయక్ తండా, రేబర్తి గ్రామాల్లోని గణేష్ మండపాలను జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు గణేష్ నిమజ్జనం సందర్భంగా శాంతియుత వాతావరణంలో నిమజ్జనాన్ని చేసుకోవాలని ఆయన సూచించారు, భక్తిశ్రద్ధలతో గణేశునికి పూజలు చేయాలని నిమజ్జన సమయంలో పెద్ద ఎత్తున డీజే లు పెట్టి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని ఆయన కోరారు. అనంతరం రెడ్యా నాయక్ తండ, రేబర్తి, యూత్ నాయకులు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, బెక్కల్ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, కొండాపూర్ ఎంపీటీసీ ఇస్లావత్ నముకు, లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెల్లపు యాదయ్య, మాజీ సర్పంచ్ బొమ్మగాని శివయ్య గౌడ్, పుల్లారి రాజు, ఐలయ్య, బందారం సాగర్, తదితరులు పాల్గొన్నారు

భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడాలి



నవతెలంగాణ-చేర్యాల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 116వ జయంతిని పురస్కరించుకుని సీపీఐ ఆధ్వర్యంలో గురువారం చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజారు వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈరి భూమయ్య, గుడెపు సుదర్శన్, కోడిపల్లి రాజు, సనాది బాబు, గుజ్జుక రమేష్, తుమ్మల ప్రభాస్, పల్లె లచ్చయ్యఎండి. షాదుల్లా, తుమ్మ ఇస్తారి, రమేష్, కుమార్, కృష్ణ పాల్గొన్నారు.

జాషువా రచనలు అజరామరం



నవతెలంగాణ-సిద్దిపేట

ఆధునిక తెలుగు కవులలో ప్రత్యేకస్థానం పొందిన కవి గుఱ్ఱం జాషువా చిరస్మరణీయులని కవి మిట్టపల్లి పరశురాములు అన్నారు. సిద్దిపేటలో గురువారం జాషువా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని, మూఢాచారాలపై తిరగబడిన జాషువా ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందారని అన్నారు. గబ్బిలం, పిరదోసి, క్రీస్తుచరిత్ర, బాపూజీ వంటి అనేక రచనలు చేసిన జాషువా కేంద్ర సాహిత్య, పద్మభూషణ్ పురస్కారాలను సైతం అందుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కవులు ఎన్నవెల్లి రాజమౌళి, ఉండ్రాళ్ల రాజేశం, బస్వ రాజ్ కుమార్, శ్రీచరణ్ సాయిదాస్, కేసుగారి రాములు పాల్గొన్నారు.

సలామ్ మిలాదున్నబీ చిత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ - సిద్దిపేట

మిలాదున్నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో గురువారం 'సలాం మిలాదున్నబీ' చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ మిలాదున్నబీ ముబారక్ తెలియజేస్తూ, పండుగలు మానవాళిని సంస్కృతికి పునరంకితం చేసి, మానవ జీవితాలను కళావంతం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, గ్రెట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబీనారుస్తుం, నైరూప్య చిత్రకారులు నహీంరుస్తుం, ఎండి రహీమ్, మొహ్మద్ సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా పంచమి రామస్వామి



నవతెలంగాణ-దౌల్తాబాద్

ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా మండల పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన పంచమి రామస్వామి నియామకమయ్యారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ఇంచార్జ్ అక్షయ్ లక్రా,ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడూ విద్యార్థుల పక్షాన ఎన్ఎస్ యూఐ పోరాటం చేస్తుందన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్కుక్: మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన నారని నర్సయ్య (86) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. గురువారం మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి, రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మండల బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య, చెక్కలి రాములు, మేర వెంకటేష్, మేకల శ్రీనివాస్, నేల పోచయ్య, దండు లక్ష్మయ్య తదితరులున్నారు.

నీరా కేఫ్ బిడ్డింగ్ (టెండర్) వేయడం ఉపసంహరించుకోవాలి

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్



నవతెలంగాణ-చేర్యాల

నీరా కేఫ్ ను ప్రభుత్వం టెండర్ వేయడం ఉపసంహరించుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్ డిమాండ్ చేశారు. గీతా కార్మికుల సమావేశం గురువారం చేర్యాల పట్టణ కేంద్రంలో నిర్వహించారు. సమావేశంలో అరుణ్ కుమార్ మాట్లాడుతూ కల్లు గీత కార్మిక సంఘం పోరాట ఫలితంగానే నీరా పాలసీ తీసుకువచ్చి జీవో యం యస్ నెంబరు 116 విడుదల చేసిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్లు నీరా కోసం బడ్జెట్ కేటాయించిందని, దీనితో నెక్లెస్ రోడ్ లో నీరాకేఫ్ నిర్మాణం చేపట్టిందన్నారు. అందులో రంగారెడ్డి జిల్లా ముద్విన్, సంగారెడ్డి జిల్లా మునిపల్లి, యాదాద్రి భువన గిరి జిల్లా సర్వేల్, నందనం నుండి నీరా సేకరణ చేయాలని నిర్ణయించిందన్నారు. నందనం లో మిషనరీ ఏర్పాటు చేసి అక్కడ బై ప్రొడక్ట్స్ తయారు చేయాలని, ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా ముద్విన్, చారుగొండ, చరికొండ, నాగిళ్ల గ్రామాల నుండి ఒక ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా నీరా సేకరణ జరుగుతుందని విమర్శించారు.ప్రారంభంలో నీరా కేఫ్ లో అమ్మకాలు బాగా జరిగాయని ప్రస్తుతం వర్షాకాలం కావడంతో అమ్మకాలు కొంత తగ్గాయని, అందరికీ అందుబాటులో నీరా లేకపోవడంతో కూడా అమ్మకాలు తగ్గాయన్నారు. నిరా తాగాలనే కోరిక ఉన్నప్పటికీ దూరం ప్రయాణం చేయాల్సి వస్తుంది కాబట్టి అక్కడికి వెళ్లలేక పోతున్నారని ఎక్కువ సెంటర్స్ లలో అమ్మితే అమ్మకాలు పెరిగే అవకాశం ఉండేదని తెలిపారు. లాభాల బాటలో నిరా కేఫ్ నడుస్తుందన్నారు.హెూటల్ ప్రారంభమై ఐదు నెలలు గడవకముందే నీరా కేఫ్ బిడ్డింగ్ కు టూరిజం శాఖ నోటీసు ఇచ్చిందని, సంవత్సరానికి రూ. 12 లక్షలకు పైగా ఎవరు ఎక్కువ బిడ్ (టెండర్) వేస్తే వారికి దీనిని అప్పగిస్తామని అనడం దుర్మార్గపు చర్య అని దీనిని కల్లు గీత కార్మికులు అందరూ ముక్త కంఠం తో వ్యతిరేకించాలని కోరారు. కార్పొరేషన్ లక్ష్యం గీత కార్మికులకు ఉపాధి కల్పించడం, ఆధునీకరణ పద్ధతులు అవలంబించడం, లాభాలు వస్తే మళ్లీ తిరిగి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు పెడుతుందని, నష్టాలు వచ్చినా వదిలి పెట్టకుండా కొనసాగిస్తుందని అందుకని టెండర్ విధానం రద్దుచేసి టాడి కార్పొరేషన్ కి అప్పగించి గీత కార్మికుల ఉపాధి మెరుగుపరచడం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కేజీకేఎస్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మేరింధ్ల శ్రీనివాస్, చేర్యాల పట్టణ సొసైటీ అధ్యక్షులు అంబాల బుచ్చిరాములు,కెజికెఎస్ పట్టణ నాయకులు గూడాల గణేష్, పోతుగంటి ప్రసాద్ పచ్చిమడ్ల రాములు, గొట్టిపర్తి రాజు, గూడాల రాజయ్య పోతుగంటి రమేష్, చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం

- మహిళల కోలాటం
- ఒగ్గు కళాకారుల హల్‌చల్
- ఆకట్టుకున్న కోయ నృత్యాలు





నవతెలంగాణ-జగదేవపూర్

మహిళల కోలాటాలు... బొమ్మ వేషాల చిందులు.. ఒగ్గు కళాకారుల ధూంధాం.. డప్పు కళాకారుల ఆటపాటలు.. కోయ జాతి వేషాలతో ఆటలు. .యువకుల నృత్యాల మధ్య వినాయకుడి నిమజ్జనం కార్యక్రమం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా కొనసాగింది. గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 24 ఏళ్లగా గ్రామంలో చవితి నవరాత్రులు నిర్వహిస్తున్నారు. వారి ఆధ్వర్యంలో బుధవారం నిమజ్జనం సందర్భంగా హైదరాబాద్ నుంచి వివిధ కళాకారులు తరలివచ్చి తమ ఆటపాటలతో అందరినీ ఆకట్టుకున్నారు. డిజే పాటలతో మహిళల కోలాటం మారుమోగింది. కొయ్యజాతి వేషాదారణలతో యువకులు నృత్యాలు చేశారు. వారితో ఫోటోలు దిగేందుకు గ్రామస్తులు ఆసక్తి చూపారు. బోమ్మ వేషాదారణలతో చిన్నారుల కేరింతలు కొడుతూ ఆటలో మునిగి తేలారు. యువసేన యూత్ ఆధ్వర్యంలో వినాయకుడి వద్ద ఒగ్గు కళాకారుల తమ ఆటపాటలతో హలా చల్ చేశారు. వివిధ రూపాలలో నృత్యాలు చేస్తూ అందరిని ఆకర్షించారు. హనుమాన్ యూత్ యువకులు నృత్యాలలో ధూంధాం నిర్వహించారు. అంబేద్కర్ యూత్, రెడ్డి సంఘం, ఇతర యూత్ సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి నిమజ్జనం కార్యక్రమాలు జోరుగా కొనసాగాయి. ఫ్రెండ్స్ యూత్ వినాయకుడి వద్ద యూత్ అధ్యక్షుడు రంగ వెంకట్ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులు కోలాటం ఆడారు. వినాయకులను గ్రామంలో గల పటాన్ చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో వివిధ యూత్ సభ్యులు హనుమాన్ యూత్ అధ్యక్షుడు మహేష్, రామకృష్ణ రెడ్డి, స్వామి, మహేందర్ రెడ్డి, కరుణకర్, వెంకట్ రెడ్డి, రాజు, మల్లేశం, రాజేష్, శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్, కృష్ణ, గిరిధర్ రావు, బాలకిసాన్, మహేష్, పోచయ్య, రమేష్, పరశురామ్, మధు, కుమార్, సత్యనారాయణ, ప్రసాద్, రిజ్వాన్, నర్సింలు గౌడ్, శివశంకర్, సోమయ్య శ్రీనివాస్, బాలకృష్ణ పాల్గొన్నారు.

భగత్ సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి



నవతెలంగాణ-గజ్వేల్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో భగత్ సింగ్ జయంతి సందర్భంగా సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర భగత్ సింగ్ పోషించారని పేర్కొన్నారు. భగత్ సింగ్ చిన్నతనంలో జలియన్ వాలాబాగ్ వద్ద దేశ స్వాతంత్ర్యం జరిగిన పోరాటంలో ఎంతోమంది మరణించిన దృశ్యాన్ని కల్లారా చూసి చలించిపోయి అప్పటినుండి నేను కూడా స్వాతంత్రం కోసం పోరాడాలి అనే విషయాన్ని గుర్తు చేశారు. అదే సందర్భంలో ఒకరోజు బ్రిటిష్ పార్లమెంటు జరుగుతుండగా వారిని భయపెట్టడం కోసం తన సహచర్ల సాహాయంతో పొగ బాంబులతో బ్రిటిష్ వారిని గడగడలాడించాలన్నారు. బ్రిటిష్ వారు ఆ విషయం తెలుసుకుని భగత్ సింగ్ కు ఉరి శిక్ష విధించాలని సిద్ధపడతారు, భగత్ సింగ్ జైల్లో ఉన్న ఆయన వెనుకడుగు వేయలేదన్నరు, జైల్లో కూడా అనేక పోరాటాలు చేశారు అని అన్నారు. ఉరి తీయబోతున్న చివరి క్షణాల్లో కూడా ఆయన లెనిన్ పుస్తకం చదువుతూ ఒక 5 నిమిషాలు ఆగండి ఈ పుస్తకం పూర్తి చేసి వస్త అని తను చనిపోతున్న అని తెలిసినా కూడా అధైర్య పడని గొప్ప వీరుడు భగత్ సింగ్ అన్నారు. భగత్ సింగ్ చివరి కోరిక ఏంటి అని అడుగుతే నా ఉరి శిక్ష నీ నల్ల బట్ట లేకుండా నా ముఖం కనబడకుండా ఉరి తీయండి నా చిరునవ్వు చూసి ప్రతీ ఒక్క భారతీయుడు చూసి నా దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో భగత్ సింగ్ పుట్టుకొస్తారు అని చిరునవ్వుతో ఉరి కంబన్ని ముద్దాడిన భగత్ సింగ్ నీ మనం స్ఫూర్తి తీసుకోవాలి అని గుర్తు చేశారు. దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం తన చిన్న వయసులో ప్రాణాలను అర్పించిన గొప్ప వీరుడు భగత్ సింగ్ అన్నారు. ఇలాంటి వీరుడి స్ఫూర్తి తో యువతి, యువకులు ముందుకు నడవాలని అన్నారు. ఈ సెమినార్ లో ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్, పట్టణ నాయకులు ప్రణయ్, భారత్, లాస్య స్వేచ్ఛ , వెన్నల, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ కర్మాగార పనుల భూమి పూజకు రైతులు తరలిరావాలి

- ఈ నెల 30న నంగునూరు మండలానికి ఇద్దరు మంత్రులు రాక



నవతెలంగాణ-నంగునూరు

ఈ నెల 30న ఉదయం 10 గంటలకు నంగునూరు మండలం నర్మెట గ్రామంలో ఆయిల్ పామ్ కర్మాగార పనులకు మంత్రులు నిరంజన్ రెడ్డి, హరీష్ రావుల చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం జరుగుతుందని, జిల్లా నుండి ఆయిల్ పామ్ రైతులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఆయిల్ పామ్ రాష్ట్ర రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్ కర్మాగార పనులకు భూమి పూజ కార్యక్రమంలో భాగంగా గురువారం నంగునూరు మండలం నర్మెట సభ స్థలి వద్ద విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే అత్యాధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో నర్మెటలో 300 కోట్ల వ్యయంతో ఆయిల్ పామ్ కర్మాగారాన్ని నిర్మిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సుమారు 18 నెలల వ్యవధిలో ఈ ఆయిల్ పామ్ కర్మాగార నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వారు తెలిపారు. అంతకు ముందు ఆయిల్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, ఇంజినీర్ శ్రీకాంత్ రెడ్డిలతో కలిసి భూమి పూజ కార్యక్రమ పనులను పరిశీలించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ తడిసిన ఉమా, రైతు బంధు మండల అధ్యక్షులు బద్దిపడగ కిష్టారెడ్డి, సొసైటీ చైర్మన్లు కోల రమేష్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎం.డీ. అజీజ్ పాషా, ఎంపీటీసీ శనిగరం బాబు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనగోని లింగం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిప్పని నాగేందర్, నాయకులు దువ్వల మల్లయ్య, సంగు పురేందర్, పుప్పాల నారాయణ, రవీందర్ రెడ్డి, సంద సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మానవీయ విలువలపై చాగంటి ప్రవచనాలు



నవతెలంగాణ - సిద్దిపేట

ఈ నెల 30, అక్టోబర్ 1, 2 రోజుల్లో మానవియ విలువలు అంశంపై చాగంటి కోటేశ్వరరావు తన ప్రవచనాలను సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినిపించనున్నట్లు సిద్దిపేట ఉత్సవ కమిటీ నిర్వాహక అధ్యక్షులు నందిని శ్రీనివాస్ తెలిపారు. చాగంటి ప్రవచనాల కరపత్రాన్ని సిద్దిపేట ఉత్సవ కమిటీ ప్రవచనాల వేదిక వద్ద గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు సిద్దిపేటను అన్ని రంగాలలో రాష్ట్రంలో ముందు ఉంచారని, ఆధ్యాత్మిక రంగంలో కూడా ముందు ఉంచాలని, మానవీయ విలువలను సమాజానికి అందించాలనే ఉద్దేశంతో చాగంటి కోటేశ్వరరావును ఒప్పించి మూడు రోజులపాటు ప్రవచనాలను మంత్రి ఇప్పిస్తున్నారని తెలిపారు. నేటి సమాజంలో, టెక్నాలజీ పై ఆధారపడి బ్రతుకుతున్న యువతకు, ఈ హైటెక్ యుగంలో మానవీయ విలువలను తెలుపాలని ఉద్దేశంతో మూడు రోజుల పాటు ప్రవచనాలను ఇప్పిస్తున్నారని అన్నారు. ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటల నుండి 8:30 గంటల వరకు చాగంటి వారి ప్రవచనాలు ఉంటాయని, అంతకు ముందు నాలుగున్నర గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ప్రవచనాల అనంతరం ప్రసాదంతో పాటు, అల్పాహారం ఉంటుందని తెలిపారు. సుమారు 20వేల మంది ప్రవచనాలను వినడానికి వచ్చే అవకాశాలు ఉన్నాయని, వారందరికీ సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రవచనాల వద్ద ఏర్పాట్లు అన్ని పూర్తి అవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు కృష్ణమాచార్యులు, మధుసూదన్, గంప శ్రీనివాస్, శ్రీకాంత్, పోశెట్టి శ్రీకాంత్, అనిల్, శ్రీనివాస్, రాజు, బచ్చు రమేష్, శ్రీనివాస్, రాములు, పాల్గొన్నారు.

ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ప్రకటన చేయకుంటే బీఆర్ఎస్‌ను తరిమికొడతాం

- సిద్దిపేట, జనగామ జిల్లాల బీజేపీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, దశమంత రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

రాష్ట్ర ప్రభుత్వం చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటన చేయకుంటే బీఆర్ఎస్ నాయకులను ఈ ప్రాంతం నుండి తరిమి కొడతామని జనగామ, సిద్దిపేట జిల్లాల అధ్యక్షులు ఆరుట్ల దశమంతరెడ్డి, దూది శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రెవెన్యూ డివిజన్ సాధన కోసం జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షలు గురువారం 18వ రోజుకు చేరుకున్నాయి దీక్షలో బీజేపీ నాలుగు మండలాల నాయకులు కూర్చున్నారు. దీక్షా శిబిరానికి హాజరైన ఆరుట్ల దశమంత రెడ్డి, దూది శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నాడు వెట్టి చాకిరికి వ్యతిరేకంగా నిజాం రజాకార్లను తరిమికొట్టిన నేల చేర్యాల ప్రాంతమని గుర్తు చేశారు. తాలూకాగా, నియోజకవర్గ కేంద్రంగా వెలుగు వెలిగిన ప్రాంతం నేడు అస్తిత్వాన్ని కోల్పోయి అధికార బీఆర్ఎస్ నాయకుల చేతిలో కుక్కలు చింపిన విస్తరి లాగా చేర్యాల ప్రాంతం విడదీయబడి ప్రజలకు కన్నీళ్లు మిగిల్చారని మండిపడ్డారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి స్థానికేతరుడైనా ఈ ప్రాంత ప్రజలు రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంతంలో కబ్జాలు చేయడం తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలన్నారు. జేఏసీ నిర్వహించే ప్రతి ఉద్యమంలో బిజెపి ముందుంటుందని పేర్కొన్నారు. దీక్షలో బిజెపి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్, మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు, మాజీ ఎంపీపీ తోకల ఉమారాణి, రాష్ట్ర నాయకులు పోతిగంటి రాందాస్, నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, బీజేవైఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బొంగోని సురేష్ గౌడ్, ఎస్టీ మోర్చా రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్ నాయక్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నర్ర మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు కాశెట్టి పాండు, దండ్యాల వెంకట్ రెడ్డి, భిక్షపతి నాయక్, సీనియర్ నాయకుడు ముచెంతుల సిద్దారెడ్డి, వడ్లకొండ సంజీవులు, తౌట బాల్ రాజు, బద్దీపడగ శ్రీనివాస్ రెడ్డి, మాచర్ల ప్రవీణ్ గౌడ్, దండ్యాల లక్ష్మారెడ్డి, యామ శ్రీకాంత్, ఉట్లపల్లి సురేష్, మంచెర్ల గోపాల్ రెడ్డి, సనాది కరుణాకర్ తదితరులు కూర్చున్నారు. ఈకార్యక్రమంలో జేఏసీ చైర్మన్ రామగల్ల పరమేశ్వర్, కో చైర్మన్ పూర్మ ఆగం రెడ్డి, జేఏసీ డివిజన్ నాయకులు అందె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాలను విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలో నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులు చేరి సద్వినియోగం చేసుకోవాలని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు చొప్పరి వరలక్ష్మి సాగర్ కోరారు. ఈ సందర్భంగా జాలపల్లి గ్రామంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ దూల్మిట్ట గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించి. మండల కేంద్రానికి కస్తూర్బా గాంధీ పాఠశాలను మంజూరు చేయడం ఎంతో అదృష్టమని ఆమె అన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాల మంజూరుకు సహకరించిన మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంత పేద ప్రజల కోసం కస్తూర్బా గాంధీ పాఠశాలలో 6,7 తరగతి కోసం అడ్మిషన్లు ప్రారంభమైనట్లు తెలిపారు. కార్యక్రమంలో దూల్మిట్ట, జాలపల్లి ఉపసర్పంచ్ పోతరాజు మధు, రాగుల సంపత్, ఎస్ఓ స్వప్న, ఉపాధ్యాయులు నాగులపల్లి రాములు, గ్రామస్తులు బాలయ్య, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 29 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

అక్టోబర్ 1న దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం



- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

అక్టోబర్ 1న హుస్నాబాద్ నియోజకవర్గ దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో దివ్యాంగులతో సమావేశమైన ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం పోతారం (ఎస్) శుభం గార్డెన్‌లో ఉంటుందని, నియోజకవర్గంలోని దివ్యాంగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ వినోద్ కుమార్, తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం రాజిరెడ్డి, మెడబోయిన వెంకటేష్, సరిత, ఆవుల పద్మ, రాజు, సంపత్, రాజశేఖర్ రెడ్డి, సమ్మయ్య, లింగయ్య, కనకయ్య, శ్రీనివాస్, బిక్షపతి, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

కనకయ్య ఆకస్మిక మరణం బాధాకరం



- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

నవతెలంగాణ-తొగుట

మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన యువ రైతు బుర్క కనకయ్య (43) అనారోగ్యంతో ఆకస్మికంగా మరణించడం చాలా బాధాకరమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత కొద్దిరోజులుగా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కనకయ్య ఉదయం మరణించగా, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలుతో కలిసి ఆయన మృత దేహాన్ని దర్శించి నివాళి అర్పించారు. మృతుని భార్య భాగ్యమ్మ కుమార్తెలు శ్రావణి, పూజ, కుమారుడు నందులను పరామర్శించి, ఓదార్చి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. కనకయ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో రైతుబంధు అధ్యక్షులు బండారు స్వామి గౌడ్, నాయకులు పిట్ల వెంకట య్య, పంది నర్సింలు, నాగులపల్లి సుందరం, గంగోళ్ల వెంకటయ్య, సుతారి రాంబాబు, ఎంగలి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

నల్ల బ్యాడ్జీలతో అంగన్వాడీ ఉద్యోగుల నిరసన

- అంగన్వాడీలపై బెదిరింపులు మానుకోవాలి





నవతెలంగాణ-దుబ్బాక

తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడి ఉద్యోగులు రోజుకో తీరుగా సమ్మె చేస్తున్నారు. వీరు చేస్తున్న సమ్మె 18 రోజులకు చేరిన సందర్భంగా గురువారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి జి.పద్మ మాట్లాడుతూ, తమతో చర్చలు జరిపి తమ న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాల్సిన ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులపై బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనంగా రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ.5 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. న్యాయంగా పోరాడుతున్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. లేనియెడల శ్రమ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడి ఉద్యోగులు పద్మ,విజయ,నాగరాణి, సురేఖ, పద్మలత, మంజుల, స్వరూప, బాబాయి, లక్ష్మీ,రమ, పుష్ప, పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

అంగన్వాడీ ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్,ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు వసంత డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీల ఉద్యోలు చేస్తున్న సమ్మె 18వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులపై పని భారాన్ని మోపుతూనే, అధికారులతో వేధింపులకు గురి చేస్తుందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశానుసరం కనీస వేతనం రూ.26 వేల వేతనం అమలు చేయాలన్నారు. వేతనాలు పెంచేవారకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని తెగేసి చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడీ ఉద్యోగులు శోభ, స్వప్న, అనిత, మాధవి, స్వరూప, లక్ష్మీ ఎల్లవ్వ, నర్సవ్వ, మల్లవ్వ, భూమవ్వ, జగదాంబ, జయలక్ష్మి తదితరులు ఉన్నారు.

ఆరోగ్య సమాజ నిర్మాణం కోసమే కృషి చేస్తున్న ప్రభుత్వం

- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-మిరు దొడ్డి

ఆరోగ్య సమాజ నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం మిరుదొడ్డి మండలం కేంద్రంలో ట్రెస్మా ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో పేద కుటుంబానికి చెందినవారు మాత్రమే పనిచేస్తారన్నారు. వారికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని తప్పనిసరిగా వైద్యం కోసం ఐదు లక్షల వరకు ఇన్సూరెన్స్ చేయించుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ప్రవేట్ పాఠశాల ఉపాధ్యాయునికి అందించేలా కృషి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల కోసం మాత్రమే పనిచేస్తుంది తెలిపారు. ఎమ్మెల్యేగా ఒకసారి అవకాశం ఇస్తే దుబ్బాకను సిద్దిపేటలో తీర్చిదిద్దేల చర్యలు చేపడతానని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం కోసమే పని చేస్తారన్నారు. అనంతరం లక్ష్మీ నగర్ గ్రామానికి చెందిన కర్నాకర్‌ను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో వారియర్స్ యూత్ వినాయకుని నిమజ్జనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి జెడ్పిటిసి లక్ష్మీ లింగం సర్పంచ్ రాములు ఎంపీటీసీ నర్సింలు లక్ష్మి ఉపాధ్యాయులు మహిపాల్ రెడ్డి,కుంట రాజు, చార్వాక కుమార్, నరసయ్యతో పాటు జిల్లాలోని ట్రస్మా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వినాయకుడిని దర్శించుకున్న సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు నరేష్



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలోని జై భీమ్ నగర్ లో జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు నైతిక విలువలు కలిగి ఉండాలన్నారు. ఆధ్యాత్మికత కలిగిన వ్యక్తులు సమాజంలో కూడా రాణిస్తారన్నారు. యువకులు సమాజంలో మంచి చెడులను బేరీజు వేస్తూ తనదైన శైలిలో ముందుకు సాగాలని తెలిపారు. అలాగే సమాజంలో జరుగుతున్న చెడుపై ప్రతి యువకుడు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ ఎక్బల్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు, వర్డ్ సభ్యులు మచ్చ గణేష్, గ్రామ శాఖ ఉప అధ్యక్షుడు గడ్డం కనకయ్య, మండల యూత్ నాయకులు బండ శ్రీను, పెద్దలు మచ్చ చంద్రయ్య, మచ్చ యాదయ్య, గడ్డం నర్సింలు, మచ్చ దినేష్, తుర్కపల్లి నగరాజ్, యూత్ నాయకులు, తుర్కపల్లి అరుణ్, దప్పు సాయి, గడ్డం నవీన్, మచ్చ నవీన్, జై భీమ్ యూత్ అధ్యక్షుడు మచ్చ అరవింద్, యూత్ సభ్యులు ఉన్నారు.

నవతెలంగాణ-చిన్నకోడూరు

నవరాత్రులు పూర్తి చేసుకుని.. ప్రత్యేక పూజలందుకున్న బొజ్జ గణపయ్యలు బుధవారం రాత్రి నిమజ్జనోత్సవానికి బయలుదేరాయి. మండల కేంద్రమైన చిన్నకోడూరుతో పాటు పెద్దకోడూరు, మాచాపూర్, మెట్‌పల్లి, చౌడారం, మైలారం, అల్లీపూర్ తదితర గ్రామాల్లో వినాయక నిమజ్జనం సందర్భంగా గణేష్ శోభాయాత్ర నిర్వహించారు. అంతకుముందు గణేశుని లడ్డు వేలం పాట పాడారు. ఆసక్తి ఉన్న భక్తులు వేలం పాటలో పాల్గొని పలు గ్రామాల్లో రికార్డు స్థాయిలో లడ్డూ దక్కించుకున్నారు. గణేష్ నిమజ్జనం నేపథ్యంలో చిన్నలు, పెద్దలు, మహిళలు నృత్యాలు చేశారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన ట్రాక్టర్లపై విద్యుత్ వెలుగుల మధ్య వినాయకుడిని అలంకరించారు. బాణాసంచ కాల్చి, డప్పుల వాయిద్యాలతో గ్రామ పుర వీధుల్లో వినాయకుడిని ఊరేగించారు. నిమజ్జనానికి ఊరేగింపుగా వెళుతున్న గణనాథులకు మహిళలు మంగళహారతులు ఇచ్చి చెరువులు, కుంటలకు తరలించి..వెళ్లి రావయ్యా బొజ్జ గణపయ్య అంటూ వీడ్కోలు పలికారు.

ప్రజా ఆరోగ్య సంక్షేమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

ప్రజా ఆరోగ్య సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. గురువారం పలువురికి సీఎం సహాయ చెక్కులను ఆయన పంపించేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుపేదలకు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు కార్పొరేట్ స్థాయిలో వైద్యం చేయించుకునే పరిస్థితి ఉండదని భావించిన ముఖ్యమంత్రి సీఎం సహా నిధి పేదలకు వరంగా ఉంటుందనే ఈ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో అనేకమంది పేదలకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం కొంతవరకు భరిస్తుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వంలో ఇలాంటి సంక్షేమ పథకాలను తీసుకురాలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం సహా నిధి పథకం అందరికీ ఉపయోగపడుతుందన్నారు. పార్టీలకు అతీతంగా అందిస్తున్నామని తెలంగాణ ప్రభుత్వానికి అందరు సమానమని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగానే వర్గల్ మండల్ జబ్బాపూర్ సర్పంచ్ యాదగిరి, బబ్బూరి యాదమ్మ రూ 35,000 మల్యాపురం భాను ప్రసాద్, రూ 60,000 అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో కుమ్మరులకు ప్రాధాన్యం ఇవ్వాలి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్ : చట్టసభల్లో కుమ్మరులకు ప్రాధాన్యం కల్పించాలని అక్బర్ పేట్ భూంపల్లి మండల శాలివాహన కుమ్మరి సంఘం కమిటీ గౌరవ అధ్యక్షులు చౌదర్ పల్లి కుమ్మరంకు కుమార్ డిమాండ్ చేశారు. గురువారం అక్బర్ పేట్ భూంపల్లి మండల కేంద్రంలో శాలివాహన కుమ్మరి సంఘం నూతన కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం కుమ్మరంకు కుమార్ విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఊరూరా కుండలు తయారు చేస్తూ నిరసన తెలిపినా, తమను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో కుమ్మరులను అణగదొక్కే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. చట్టసభల్లో తమకు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. లేని పక్షంలో కుమ్మరులంతా ఏకమై తమ ఐక్యతను చాటుతామన్నారు. అంతక ముందు అక్బర్ పేట్ భూంపల్లి చౌరస్తా నుంచి కూడవెళ్లి వరకు మోటర్ సైకిల్లతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు భూంపల్లి నక్షత స్వామి, ఉపాధ్యక్షులు పోతారెడ్డిపేట కుమ్మరి భాగులు, ప్రధాన కార్యదర్శి చౌదర్ పల్లి బూరు బాలమల్లు, కోషాధికారి ఖాజీపూర్ శ్యామనపల్లి బాలయ్య, ప్రచార కార్యదర్శి చిట్టాపూర్ దుబ్బరాజం, కార్యదర్శి రుద్రారం స్వామి, సహాయ కార్యదర్శి జంగపల్లి సిద్దిరాములు ,కార్యవర్గ సభ్యులు మోతే చంద్రం, ఎనగుర్తి ప్రశాంత్ తదితరులు ఉన్నారు

పద్మనాభునిపల్లిలో అనంత పద్మనాభ స్వామి సామూహిక వ్రతాలు



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామంలోని పద్మనాభస్వామి ఆలయం తెలంగాణలో రెండవ అతి పెద్ద దేవాలయంగా పేరుగాంచింది. అయితే ప్రతి సంవత్సరం అనంత చతర్దశి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సింగీతం సుదర్శన్ రావ్, శంకర్ రావ్, నర్సింహా రావ్ కుటుంబీకుల ఆధ్వర్యంలో రాజ రాజేశ్వర దేవాలయంలో పద్మనాభ స్వామి సామూహిక వ్రతాలు నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల నుంచి భక్తులు పెద్దయెత్తున హాజరై, పూజలు చేసి స్వామి వారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా సింగీతం కుటుంబీకులు మాట్లాడుతూ మానవుని దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకోవాలని సూచించారు. భక్తి భావం ప్రతి ఒక్కరిలో మార్పు తీసుకువస్తుందన్నారు. కార్యక్రమంలో అర్చకులు సింగీతం ఫణిధర్ శర్మ, శశిధర్ శర్మ, శ్రీ చరణ్, సాయి చరణ్ శర్మలు,వివిధ జిల్లాల భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

నీటి శుద్ధీకరణ ప్లాంట్లను ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామాలలో నీటి శుద్ధీకరణ ప్లాంట్లను ఏర్పాటు చేసి ఉచితంగా నాణ్యమైన మంచినీటిని అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇతర నియోజకవర్గాలలో బాలవికాస సహాయంతో మున్సిపల్ పట్టణంతో పాటు గ్రామాలలో నీటి శుద్ధీకరణ ప్లాంట్లను ఏర్పాటు చేసి తక్కువ ధరకే నాణ్యమైన మంచినీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు వ్యాపించే వ్యాధులు కలుషిత గాలి నీరు ద్వారానే ఎక్కువ వస్తాయని అన్నారు. ప్రస్తుతం ప్రజలందరూ నాణ్యమైన మంచినీటి కోసం నీటిని కొనుగోలు చేసి తాగడం జరుగుతుందని దీంతో ప్రతి కుటుంబం సుమారు రూ.500 నుంచి రూ.వెయ్యి ఖర్చు చేస్తోందన్నారు. పెరుగుతున్న నిత్యవసర సరుకులు ధరలు కుటుంబాలను ఇబ్బందులకు గురి చేస్తుంటే , నీటి లీకేజీలు వాతావరణ మార్పుల వల్ల వచ్చే వ్యాధులు వల్ల వైద్యానికి అప్పుల పాలు కావాల్సి వస్తుంది ప్రజల మెరుగైన ఆరోగ్యం కోసం గజ్వేల్ నియోజకవర్గం లో నీటి శుద్ధికరణ ప్లాంట్లను వెంటనే ఏర్పాటు చేసి ఉచితంగా నీరు అందించాలన్నారు.

4వ రోజుకు చేరిన ఆశావర్కర్ల సమ్మె



నవతెలంగాణ-దౌల్తాబాద్

తహసీల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల సమ్మె గురువారం నాటికి 4వ రోజుకు చేరుకుంది. సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.భాస్కర్ సమ్మెకు మద్దతు తెలిపిన అనంతరం మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలనీ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్లు వీరంతా మహిళలు బడుగు,బలహీన వర్గాలకు చెందిన వారని తెలిపారు. ఆశాలు ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నారని తెలిపారు.కరోనా మహమ్మారి కాలంలో సైతం కరోనా నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. హెల్త్ , డబ్ల్యూహెచ్వో ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డులను కూడా ప్రకటించిందని.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశ వర్కర్లకు ఫిక్స్ డ్ వేతనం 18000 ఇవ్వాలని పిఎఫ్,ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించి హెల్త్ కార్డులు ఇవ్వాలని,ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. పారితోషకాలు లేని అదనపు పనులను ఆశలతో చేయించకూడదని, 32 రకాల రిజిస్టర్స్ ను ప్రభుత్వమే ప్రింట్ చేసి అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఈ సమస్యలు పరిష్కరించాలని లేనియెడల ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ మంజుల, సుకన్య, లావణ్య, షహిన్, లక్ష్మి, శాహేదా, రేణుక, రాని, స్వప్న, మాదవి, బాలమని, శోభారాణి పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కార్మికుల సత్తా చూపిస్తాం

- బీఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామెళ్ళ ఐలయ్య



నవతెలంగాణ -గజ్వేల్

వచ్చే అన్ని ఎన్నికల్లో కార్మికుల సత్తా చూపిస్తామని తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం అధ్యక్షులు కామెళ్ళ ఐలయ్య అన్నారు. గురువారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కార్మికుల ఓట్లు వేసుకొని తర్వాత కార్మిక సంక్షేమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మర్చిపోతున్నాయని ఆయన అన్నారు. మొదటగా తెలుగు రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కార్మికుల సత్తా నిరూపించుకుంటామన్నారు. తెలంగాణ ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు విషయంలో పట్టించుకోవటం లేదని ఇప్పటివరకు చైర్మన్ నియమించలేదన్నారు. కార్మిక శాఖలో నిధుల దోపిడీ జరుగుతుందని నిధులు పక్కదారి పడుతున్నాయని ఆయన విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన స్పందన లేదన్నారు. గత 20 సంవత్సరాలుగా బి.ఎన్.ఆర్ , కేఎస్ ఆధ్వర్యంలో అనేక పోరాటం సాగించమని కొన్ని హక్కులను సాధించుకున్నప్పటికీ ప్రభుత్వం అణచివేసే కుట్ర చేస్తుందని ఆయన విమర్శించారు. రెండు దశాబ్దాల పోరాటం స్ఫూర్తితో ఇటీవల జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన మహాసభల ద్వారా అనేక నిర్ణయాలు తీసుకున్నామని ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరిని వచ్చే ఎన్నికల్లో ఎండగడతామన్నారు. కార్మికుల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు.

కుటుంబ సభ్యులు ధైర్యంతో ఉండాలి

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ -గజ్వేల్

ఇంటిలో కుటుంబ సభ్యుడు చనిపోయినప్పుడు ఉన్నవారు ధైర్యంతో ఉండాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ముట్రాజ్ పల్లి గ్రామంలో మాదగారి యాదగిరి అకాల మరణంతో ఆ కుటుంబాన్ని నర్సారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు తాను అండగా ఉంటానని ఆయన చెప్పారు. మనోధైర్యంతో ఉండాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే బాధిత కుటుంబాలను ఆదుకుంటామని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ నాయిని యాదగిరి, కాంగ్రెస్ నాయకులు నక్క రాములు, గుంటుక శ్రీనివాస్, ఆంజనేయులు, జాంగిర్ ఖాన్, శ్రీకాంత్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

హరితవిప్లవానికి సృష్టికర్త స్వామినాథన్

- గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ- గజ్వేల్

భారత దేశంలో హరిత విప్లవానికి శ్రీకారం చుట్టి వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన వ్యవసాయ శాస్త్రవేత్త ఎం ఎస్ స్వామినాథన్ మృతి భారత వ్యవసాయ రంగానికి తీరని లోటని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారత దేశంలో మెజారిటీ ప్రజలు ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగ అభివృద్ధికి స్వామినాథన్ ఎంతో శ్రమించి బలమైన పునాదిని వేశారని అన్నారు.కొత్త వంగడాలను సృష్టించడం ద్వారా భారత దేశంలో ఆహార ధాన్యాల కొరత లేకుండా అనేక హైబ్రీడ్ వంగడాలను స్వామినాథన్ కనిపెట్టాడని కొనియాడారు. స్వామినాథన్ ఆలోచనలకు అనుగుణంగానే ఇవ్వాల వ్యవసాయ ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించిందని అన్నారు.తన జీవిత కాలం వ్యవసాయ రంగం కోసం రైతుల శ్రేయస్సు కోరి అనునిత్యం శ్రమించిన స్వామినాథన్ భారత చరిత్రలో తనదైన ముద్రను వేసుకున్న గొప్పవారని అన్నారు.

భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనాలను నిర్వహించుకోవాలి



నవతెలంగాణ-కోహెడ

భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనాలను నిర్వహించుకోవాలని ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవెందర్‌రావు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు పేర్యాల నవ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాలనీలలో కొలువుదీరిన వినాయక మండపాలను వారు సందర్శించారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు, శ్రేయోభిలాషులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరాత్రులు పూజలు నిర్వహించిన వినాయకుడిని ఘనంగా సాగనంపాలని, ఎలాంటి అల్లర్లు జరగకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం వారిని నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, బీఆర్ఎస్ యువత అధ్యక్షులు జాలిగం శంకర్, మంద రాజయ్య, బబ్బురు శ్రీనివాస్, వార్డు సభ్యులు వేల్పుల వెంకటస్వామి, ర్యాగటి బాబు, వేల్పుల జాన్, వేల్పుల లక్ష్మి నారాయణ, వేల్పుల శంకరయ్య, మంద అరవింద్, వేల్పుల మహేష్‌బాబు, పొన్నాల అరుణ్, అభిషేక్, గడ్డం రవి, బెజ్జంకి రాజు, తలారి నర్సయ్య, పేర్యాల సాయికిరణ్, ఆరె జగదీష్, లక్ష్మీనర్సయ్య, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలానికి చెందిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ధరావత్ తిరుపతి నాయక్ తండ్రి ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఓడితల సతీష్ కుమార్ గురువారం ఆయన ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి భూక్యమంగా శ్రీనివాస్, ఎంపీపీ లకావత్ మానస సుభాష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుగులోతు తిరుపతి నాయక్, మాలోతు సత్యం నాయక్, మోతిలాల్ నాయక్, శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలకు విరాళం అందించిన మధుసూదన్ రెడ్డి



నవతెలంగాణ-ములుగు

గురువారం మండల పరిధిలోని బైలంపూర్ గ్రామంలో నేర్లపల్లి మధుసూదన్ రెడ్డి గణపతిని దర్శించుకుని ఎస్ కె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఐదు విగ్రహాలకు రూ.50 వేల విరాళం అందించారు. భగవంతుని ఆశీర్వాదంతో ప్రజలందరూ చల్లగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కనకయ్య సాయి రెడ్డి సురేష్ షాహిద్ బాబు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్లతో బీసీ మహిళలకు ఒరిగేదేమీ లేదు



నవతెలంగాణ-కొండపాక

పార్లమెంటు సమావేశాలలో ప్రకటించిన 33 శాతం మహిళా రిజర్వేషన్లు అగ్రవర్ణాలకు తప్ప బీసీ మహిళలకు ఒరిగేదేం లేదని సిద్దిపేట జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు కందూరి అయిలయ్య పేర్కొన్నారు. గురువారం లకుడారం గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అమలయ్యే సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ విజయానికి బాట అని పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని, ముఖ్యమంత్రికి ప్రజల మద్దతు ఎప్పటికీ ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా శ్రీహరి యాదవ్



నవతెలంగాణ-తొగుట

గొర్ల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు గా పోచబోయిన శ్రీహరి యాదవ్ రెండవ సారి ఎంపిక కావడం హర్షించ దగ్గ విషయమని సిద్దిపేట జిల్లా గొర్ల కాపరోల సహకార సంఘం అధ్యక్షుడు పాతుకుల వెంకటేశం అన్నారు. గురువారం సంగా రెడ్డిలో జేడీ ఆఫీసులో శ్రీహరి యాదవ్ 2వ సారి ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా గొర్ల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులుగా మరోసారి బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషకరం అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన మంత్రి హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ లకు గొల్ల, కురుమల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందాపూర్ సర్పంచ్ బొడ్డు నర్సింలు యాదవ్, ఆర్ అండ్ ఆర్ కాలనీ యాదవ సంఘం అధ్యక్షుడు కొమ్ము ఉమేష్ యాదవ్,సిద్ది పేట ఎల్లం యాదవ్,మాజీ సర్పంచ్ గణేష్ యాద వ్, కన్నా యాదవ్,గజ్వేల్ యాదవ సంఘం అధ్య క్షుడు బండారు వెంకటయ్య,దౌల్తాబాద్ మండల యాదవ సంఘం అధ్యక్షులు బి.సత్యం,యువజన అధ్యక్షులు శేఖర్ తదితరులు ఉన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని 229 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావుతో కలిసి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి గురువారం పంపిణీ చేశారు. ఆ తర్వాత దుబ్బాకలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ముస్లింలకు రూ.1 లక్ష చెక్కులను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమి, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జెడ్పిటిసి కడ్తాల రవీందర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాష్, ఏఎంసీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ,ఆత్మ కమిటీ చైర్మన్ నమిలే భాస్కరాచారి, మున్సిపల్ కౌన్సిలర్లు, నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, పలువురు పాల్గొన్నారు.

చెక్‌డ్యాం నిర్మాణానికి నిధులు మంజూరు



నవతెలంగాణ-చిన్నకోడూరు

చిన్నకోడూరు మండలం మల్లారం గ్రామంలో చెక్ డ్యాం, బతుకమ్మ మెట్టు నిర్మాణ పనులకు రూ.1.33 కోట్లు మంజూరైనట్లు మల్లారం గ్రామ సర్పంచ్ చుంచు జ్యోతి ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వద్ద సీఎం కేసిఆర్, మంత్రి హరీశ్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బాలయ్య, ఉప సర్పంచ్ హరీష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.